# స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు -ఎమ్మెల్యే ఇంటూరి

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు14**

నియోజకవర్గ ప్రజలకు స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలన నుండి విముక్తి పొందటానికి నిర్వహించిన జాతీయోద్యమంలో ఎందరో మహానుభావులు అలుపెరుగని పోరాటాలు చేశారు అని అన్నారు. దేశ విముక్తి కోసం చేసిన పోరాటం ప్రపంచంలోనే అపూర్వమైనది. దీర్ఘకాలంగా సాగిన పోరాటంలో ఎంతోమంది స్ఫూర్తి



ప్రదాతలు ప్రాణాలు త్యాగం చేశారు అని అన్నారు. వారి త్యాగ ఫలితమే ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వాత్రంత్రం. భారత దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుకోవడం మన భాధ్యతగా భావించాలి. స్వాత్రంత్ర్యం కోసం పోరాడిన త్యాగధనులకు నివాళులు అర్పిస్తూ గర్వంగా త్రివర్ణ పతకానికి సెల్యూట్ చేద్దాం అని అన్నారు. స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను అని నాగేశ్వరరావు తెలిపారు.

# సిద్ధి వెంకటబుచ్చేశ్వరరావుకు
# నామినేటెడ్ పదవి సిద్ధించేనా?

**పార్టీకి చేసిన సేవకు గుర్తింపు లభించేనా?**
**పార్టీ వీర విధేయునికి నామినేటెడ్ వరం ఇచ్చేనా?**
**చేనేతలకు ప్రాధాన్యతను ఇవ్వాల్సిందే.?**



**చీరాల, ఆగస్టు14,పెన్ పవర్ :**

రాష్ట్రంలో నామినేటెడ్ పదవు ల పందేరం సిద్ధమయింది. ఎవరి పద్ధతిలో వారు,తమదైన శైలి లో, ముమ్మరంగా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. కానీ తెలు గుదేశం పార్టీ అధినేత చంద్రబా బు మాత్రం, కష్ట కాలంలో పార్టీ కి అండగా నిలిచినవారికి, పార్టీ కోసం ఎన్నో కష్టనష్టాలకోర్చి,పా ర్టీని గెలిపించిన వీర విధేయులకు మాత్రమే, నామినేటెడ్ పద వులు ఇవ్వాలని తీర్మానించుకున్నట్లు తెలుస్తుంది. అదే ఆచ రణలో నిజాయితీగా పాటిస్తే, చీరాల నియోజకవర్గ పరిధిలో, ఇంచుమించు రెండు దశాబ్దాలుగా, తెలుగుదేశంపార్టీకి వీర విధే యునిగా ఉంటూ,తెలుగు దేశం పార్టీ గెలుపుకై, ఎన్నో కష్టనష్టా లకోర్చి పార్టీని గెలిపించేందుకు కీలక పాత్ర పోషించిన, ప్రముఖ వ్యాపారవేత్త సిద్ధి వెంకటబుచ్చేశ్వరరావు ముందు వరుసలో ఉంటారు. చీరాల మండల పరి ధిలో కీలకమైన దేవాంగపురి మేజర్ పంచాయతీలో, మహా మహులైన సీనియర్ నేతలను సైతం, మట్టి కరిపించేలా అత్య ధికశాతం ఓట్లను, తెలుగుదేశం పార్టీకి వచ్చేలా,బుచ్చేశ్వరరావు చేసిన కృషి, నూతన చరిత్ర నే సృష్టించింది.

**చేనేతలకు ప్రాధాన్యతను ఇవ్వాల్సిందే.?**

చేనేత సామాజిక వర్గ ప్రజలు అధికంగా ఉన్నచోట, చేనేత లకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నా, అభ్యర్థి ఎవరైనా సరే, గెలిపించడమే లక్ష్యంగా చేనేతలందరూ కృషి చేశారు. మాస్టర్ వీవర్స్ అధ్య క్షునిగా, దేవాంగపురి నుండి పందిళ్ళపల్లి వరకు, చీరాల నియోజకవర్గ పరిధిలో అత్యధి కంగా ఉన్న, చేనేత సామాజిక వర్గ ప్రజలను, తెలుగు దేశం పార్టీ వైపు మళ్ళించటంలో, సిద్ధి వెంకట బుచ్చేశ్వరరావు ఎంతో కష్టపడ్డారు. అధికారం లో ఉన్న వైసిపి నేతలు ఎంత ఇబ్బంది పెట్టినా, అధికారుల దాడుల పేరిట భయపెట్టినా, మనో ధైర్యాన్ని కోల్పోకుండా, తెలుగుదేశం పార్టీని గెలిపించ డంలో కీలకపాత్ర పోషించారు.

**గెలిచిన ఎమ్మెల్యే, ఎంపీ ల నిర్ణయమే కీలకం.**

తెలుగుదేశం పార్టీకి క్షేత్రస్థాయి లో అండగా నిలిచి, పార్టీని గెలిపించిన వీర విధేయుల వివరా లను,అధినేతకు తెలపాల్సింది. సిఫారసు చేయాల్సింది, గెలిచి న ఆయా అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ప్రజా ప్రతిని ధులే. మరి స్థానిక పరిస్థితులపై వారికి పూర్తి అవగాహన వచ్చిం దో.? రాలేదో.?, ఎవరు పార్టీ కోసం నిజంగా కష్టపడ్డారు.? ఎవ రు పార్టీ కి వీర విధేయులో అనే అంశాన్ని గుర్తించగలిగారో..?, లేదో..?, స్పష్టంగా అర్థం కాని పరిస్థితి నెలకొంది.ఏమి చేయక పోయినా.?, తామేదో చేసామం టూ డాంబికాలు పోతూ, భజన పరులకు నామినేటెడ్ పదవు లు ఇప్పిస్తారో.?, లేక పట్టుబట్టి పార్టీ కోసం కష్టపడిన సిద్ధి వెంక ట బుచ్చేశ్వరరావు లాంటి వారి కి,నామినేటెడ్ పదవులు ఇప్పించుకుని, తమ గౌరవాన్ని నిలబె ట్టుకోవటమే కాకుండా, కష్టపడే వారికి గుర్తింపు లభిస్తుందనే ఆత్మవిశ్వాసాన్ని, తెలుగుదేశం పార్టీ శ్రేణులలో నింపుతారో.,? లేదో.? అసలు ఎమ్మెల్యే, ఎంపీ ల మనసులో ఏముందో.?,వేచి చూడాల్సిందే.



# ఉడకని కందిపప్పు

**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 14**

జిల్లాలోని పౌరసరఫరాల గోదాముల నుంచి కందిపప్పు, గోధుమపిండి, చక్కెర రేషన్ డీలర్లకు రావడం లేదు. కేవలం బియ్యం వచ్చాయి. బహిరంగ మార్కెట్ లో కిలో కందిపప్పు రూ.170-180కు, గోధుమ పిండి రూ.60కు చేరింది. ఇంటింటికీ రేషన్ పంపిణీలో రూ.67కే కిలో కందిపప్పు, రూ.20కే కిలో గోధుమ పిండి ఇచ్చేవారు. ఏడాదిగా రేషన్ కార్డుదారులకు ఇవ్వకపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు ప్రతినెలా ప్రభుత్వం అందించే నిత్యావసర సరకులు నాలుగు రకాలే అయినా వాటిని కూడా పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదు. బియ్యం మినహా మిగతా మూడు సరకులను అందించిన దాఖలాలు లేవు. కార్డుదారులకు ప్రతినెలా అందించే కందిపప్పు గత ప్రభుత్వం సరిగా ఇవ్వలేదు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం బియ్యమే అందిస్తోంది. పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో కందుకూరు రైతుబజార్లలో కందిపప్పు విక్రయిస్తున్న వినియోగదారులు ఆసక్తి చూపడం లేదు.

**ఇదీ పరిస్థితి...:** నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు లక్షకు పైగా కార్డులు ఉన్నాయి.ప్రతినెలా సుమారు 10 టన్నుల కందిపప్పు అవసరమవుతోంది. బహిరంగ మార్కెట్లో రూ.180 ధర పలుకుతుండగా చౌక దుకాణాల ద్వారా రూ.67కే పంపిణీ చేయాల్సిన కందిపప్పు సరఫరా చేయకపోవంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు.రాయితీ కందిపప్పు ధరకు మార్కెట్ ధరకు వ్యత్యాసం ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వం సరఫరాను నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా రాయితీపై కందిపప్పు అందించాలని కార్డుదారులు కోరుతున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో కంది పప్పు సరఫరా లేక అప్పుచేసి పప్పు కూర వండి పెడుతున్నామని కార్యకర్తలు వాపోతున్నారు. ప్రతి రోజూ పప్పు కూర వండాలనే ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి.పప్పు ఈనెల మొత్తం రాదు అని అధికారులు తెలిపారని ఇలా అయితే ఎలా అని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రేషన్ దుకాణాల ద్వారా కందిపప్పును సబ్సిడీ ధరకు అందించాలని వినియోగదారులు కోరుతున్నారు.

# కొమరోలులో ఘనంగా
# హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

***బిజెపి జిల్లా కార్యదర్శి పాతకోట బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ.***
***ఆంజనేయస్వామి నాలుగు రోడ్ల కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు కార్యకర్తలు.***
***దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహణ.***
***ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి.***
***బిజెపి జిల్లా కార్యదర్శి పాత కోట బ్రహ్మానంద రెడ్డి.***

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 14**

భారత 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి దేశభక్తిని చాటాలనే ఆశయంతో దేశ ప్రధాని నరేంద్ర మోడీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టారని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి పాతకోట బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న భారత స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలనే పిలుపుమేరకు బుధవారం కొమరోలు నివాసి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి పాతకోట బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ సందర్భంగా కొమరోలు లోని ఆంజనేయస్వామి ఆలయ కూడలిలో మండల బిజెపి నేతలు కార్యకర్తలుతో కలిసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ సందర్భంగా జాతీయ జెండాలను ప్రదర్శించారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా కార్యదర్శి పాతకోట బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఎందరో దేశభక్తుల త్యాగ ఫలితంగా మన దేశానికి ఆంగ్లేయుల నుంచి విముక్తి కలిగి భారతదేశానికి స్వాతంత్రం లభించిందని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుల కృషి, త్యాగల ఫలితాలను ప్రతి భారతీయుడు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు .దేశ స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను అనుసరిస్తూ ,వారు చూపిన బాటలో నడుస్తూ దేశ ప్రగతికి ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. నరేంద్ర మోడీ లో గల దేశభక్తి, దేశ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి చేస్తున్న కృషిని గుర్తుంచుకొని ప్రజలు మూడవ పర్యాయం నరేంద్ర మోడీని దేశ ప్రధానిగా ఎన్నుకున్నారని ఆయన గుర్తు చేశారు. కావున దేశ ప్రధాని ఇచ్చిన పిలుపుమేరకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఇంటింటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు .ఆ కార్యక్రమంలో బిజెపి కొమరోలు మండల శాఖ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, కార్యదర్శులు వేణు ,నారాయణ తదితర నేతలు కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# కందుకూరు మున్సిపాలిటీని సుందరంగా
# ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**







**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 14**

కందుకూరు మున్సిపాలిటీని సుందరంగా, ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. అన్ని వార్డుల్లో పూర్తిగా సి సి రోడ్లు, సైడ్ కాలువలు నిర్మించి, తద్వారా స్వచ్ఛ కందుకూరుగా మార్చాలన్న పట్టుదలతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కందుకూరు పట్టణంలోని ఉప్పుచెరువు వద్ద శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం దగ్గర నుంచి... కోవూరురోడ్డు లోని అగపే చర్చి వరకు డ్రైనేజీ కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం ఉదయం శంకుస్థాపన చేశారు. మొత్తం అంచనావిలువ 26.10 లక్షలు కాగా, ఆ నిధులతో రోడ్డుకు రెండు వైపులా 630 మీటర్లు దూరం సైడ్ కాలువలు, మధ్యలో ఎనిమిది చోట్ల పైపు కల్వర్టులు నిర్మించనున్నారు. పట్టణంలో ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం అనేది కనిపించకూడదని అధికారులను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆదేశించారు. అవసరమైనచోట్ల సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. పక్కనే ఏకలవ్యనగర్ లో, ఎస్టీ కాలనీవాసుల కోరిక మేరకు కొత్తగా ఏర్పాటు చేసిన రోడ్డును, కాలువ పూడికతీత పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అంతకు ముందు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, మంచిరాజు వెంకట మురళీమోహన్, కూనం నరేంద్ర, వడ్డేళ్ళ రవిచంద్ర, చుండూరి శ్రీను, మధు, యర్రా మునలయ్య, షేక్ నాగూర్, వేముల ప్రసాద్, సవిడిపోయిన వెంకటకృష్ణ, ముచ్చు వేణు, పులి నాగరాజు, రెబ్బవరపు మాల్యాద్రి,కంసాని మయూరి, భవనాసి వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# రెండేళ్లు పాటు దిగ్విజయంగా కొనసాగిన బొల్లినేని దంపతుల అన్నదాన కార్యక్రమం

## అన్నా క్యాంటీన్లు ప్రారంభమయ్యే వరకు అన్నదాన కార్యక్రమం కొనసాగించిన బొల్లినేని

## ఎన్ని కష్టాలు ఎదురైనా దీక్షలాగా సాగిన అన్నదాన కార్యక్రమం -ఎందరో నిరుపేదల ఆకలి తీర్చిన బొల్లినేని దంపతులు





**పెన్ పవర్ - శ్రీకాళహస్తి,ఆగస్టు 14**

ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ కైలాసంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీ వాయు లింగేశ్వర స్వామి అమ్మవార్లు వెలసిన పవిత్ర క్షేత్రం శ్రీకాళహస్తి ప్రసిద్ధి చెందింది. ఇటువంటి క్షేత్రంలో మనం పెట్టడమే పూర్వజన్మ సుకృతంగా భావిస్తారు. అలాంటి క్షేత్రంలో ఎంతోమంది సాధువులు, సన్యాసులు, బిచ్చగాళ్ళు,భక్తులు ఎంతోమంది వస్తూ పోతూ ఉంటారు. టిడిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రామసేతు వంతెన పక్కన ఒక అన్న క్యాంటీన్, బస్టాండ్ సమీపంలో మరో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడంతో ఎంతోమంది ఐదు రూపాయలు చెల్లించి కడుపునిండా ఆకలి తీర్చుకునేవారు. ఎంతోమంది నిరుపేదలకు ఈ క్యాంటీన్లు ఉపయోగకరంగా ఉండేది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లు మూత పడ్డాయి. దీంతో కడుపునిండా తినడానికి డబ్బు ఉంటే తప్ప ఆకలి తీర్చుకునే పరిస్థితి లేకుండా పోయింది. అటువంటి సమయంలో శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, జెకె స్టిల్స్ అధినేత, ప్రముఖ సంఘ సేవకులు, టిడిపి సీనియర్ నాయకుడు బొల్లినేని జగన్నాథం నాయుడు ఆయన సతీమణి బొల్లినేని కళావతి దంపతులు ప్రతిరోజు పేదల ఆకలి తీర్చాలని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఆనాటి నుండి ఆగస్టు 15వ తేదీకి అన్నదాన కార్యక్రమం ప్రారంభించి రెండేళ్లు పూర్తి చేసుకోబోతుంది. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అన్నా క్యాంటీన్లు ప్రారంభం కానుండడంతో ఆగస్టు 15 అన్నదానం చేసి,ఇకపై ఈ అన్నదాన కార్యక్రమాన్ని విరమించనున్నట్లు బొల్లినేని దంపతులు తెలిపారు.

**జరెండేళ్లు పాటు దిగ్విజయంగా కొనసాగిన అన్నదాన కార్యక్రమం**

ప్రతిరోజు కొనసాగే ఈ అన్నదాన కార్యక్రమంలో బొల్లినేని దంపతులు స్వయంగా ఇంటి వద్ద వంట చేసుకుని తమ వాహనములో అన్నం ,కూరలు తీసుకు వచ్చి శ్రీకాళహస్తి పట్టణంలోని బైపాస్ రోడ్డు పక్కన జెకె స్టిల్స్ షాపు వద్ద మధ్యాహ్నం 12 గంటలకు అన్నపూర్ణ స్తోత్రం పటించి పేదలకు అన్నదానం ప్రారంభించడం వారి రోజువారి దినచర్యలో ఒక భాగం. అప్పటికే క్యూలో వందల మంది అన్నదానం కోసం ఎదురు చూస్తుంటారు. ఎంతోమంది గ్రామాల నుంచి శ్రీ కాళహస్తి పట్టణంలో కూలి పనులు చేసుకునే వారు, బిక్షగాళ్లు, బాటసారులు కడుపునిండా భోంచేసి ఆకలి తీర్చుకుని వెళ్తుంటారు. ఒక్కసారి అన్నదానం చేయాలంటేనే తల ప్రాణం తోకకు వస్తుంది. అలాంటివి ప్రతిరోజు అన్నదానంకు కావలసిన ఫలసరుకులు తెచ్చుకుని, స్వయంగా వంట చేసుకుని సమయానికి పేదలకి భోజనం పెడుతూ వారి కళ్ళల్లో ఆనందం చూసిన దంపతులు బొల్లినేని దంపతులు. ఇలాంటి మహా పుణ్యక్షేత్రంలో అన్నా క్యాంటీన్ లేకపోయినా, అన్నదానాలు జరగకపోయినా, బొల్లినేని అన్నదాన కార్యక్రమానికి శ్రీ కాళహస్తి నియోజకవర్గం లో మంచి పేరు వచ్చింది. అన్నదాన కార్యక్రమాన్నికి వెళితే రుచికరమైన భోజనం దొరుకుతుందని ఎంతోమంది ఎదురుచూస్తుంటారు. అన్నంతో పాటు సాంబారు, రసము ,మజ్జిగ, వాటికి సరిపడా కర్రీస్ హోటల్ భోజనం కంటే ఎక్కువగానే అన్నదానం చేశారు. ఏదైనా పర్వదినాలు వస్తే స్వీట్లు కూడా పంచిపెట్టడం వారి ప్రత్యేకత. అన్నదాన కార్యక్రమం నిత్యం నిర్వహించడం ఎంత కష్టమైనా శ్రీకాళహస్తిలో అన్న క్యాంటీన్లు ప్రారంభమయ్యే వరకు తను అన్నదాన కార్యక్రమం నిరాటంకంగా నిర్వహిస్తామని మాట నిలబెట్టుకున్నారు.

**అన్నా క్యాంటీన్లు ప్రారంభమయ్యే వరకు నిరంతరాయంగా కొనసాగిన అన్నదాన కార్యక్రమం**

(ఎన్డీఏ కూటమి) టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అన్నా క్యాంటీన్లు ప్రారంభం అయ్యేంత వరకు అన్నదానం నిర్వహిస్తామని బొల్లినేని దంపతులు మాట ఇచ్చారు. (ఆగస్టు 15 ) 75 వ స్వాతంత్ర దినోత్సవము పురస్కరించుకొని రాష్ట్రంలో పలుచోట్ల ఎన్డీఏ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ప్రారంభించనుంది. ఇచ్చిన మాట ప్రకారం రెండేళ్ల వరకు అన్నదాన కార్యక్రమం పూర్తిచేసుకుని ఇక ఈ కార్యక్రమం విరమించనున్నామని తమకు సహకరించిన తమ సతీమణి కళావతికి ఆయనకృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల కృపతో పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళహస్తిలో అన్నదానం కార్యక్రమం కొనసాగించే శక్తిని ఇచ్చినందుకు రుణపడి ఉంటామని అన్నారు.

**ఎన్ని కష్టాలు ఎదురైనా దీక్షలాగా సాగిన అన్నదాన కార్యక్రమం**

అన్నదానం చేయాలనుకున్న రోజు నుండి ఇప్పటివరకు ఎన్ని కష్టాలు వచ్చినా, భారీ వర్షాలు వచ్చినా , నిత్యవసర సరుకులు, కూరగాయలు ధరలు ఆకాశాన్ని అంటినా ఎక్కడా వెనక్కి తగ్గకుండా దీక్షలాగా తీసుకుని బొల్లినేని దంపతులు అన్నదానం కొనసాగించారు. ఒక ఇంటిలో వంట చేసుకుని తినాలంటే ఎంతో ఖర్చు ఉంటుంది. అలాంటిది ప్రతిరోజు వందలాదిమందికి అన్నదానం చేయాలంటే ఎంత ఖర్చు ఉంటుందో దానికి తోడు ఎంత శ్రమ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇటు ఖర్చు, అటు శ్రమ రెండిటిని భరిస్తూ ఎక్కడ విసుగు చెందకుండా , చిరునవ్వు చెదరకుండా తమ వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికి నవ్వుతూ అన్నం వడ్డిస్తూ బొల్లినేని దంపతులు పేదల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

**ఎందరో నిరుపేదల ఆకలి తీర్చిన బొల్లినేని దంపతులు**

రెండేళ్లు పాటు ఎంతోమంది పేదవారికి ఆకలి తీర్చిన బొల్లినేని దంపతులు మనసారా ఆశీర్వాదాలు ఇచ్చారు. ఎన్ని దానాలు చేసినా మనిషికి తృప్తి కలగకపోవచ్చు. ఆకలి తీరితే తృప్తిగా చాలు అనే దానం అది అన్నదానం ఒక్కటే. అన్నదానం కార్యక్రమం కాకుండా, తమ వద్దకు ఏ సహాయం కావాలని వచ్చిన లేదు అని చెప్పకుండా సహాయం చేయడం బొల్లినేని దంపతుల ప్రత్యేకత. ఎన్నో దేవాలయాలకు విరాళాలు కూడా అందించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రముఖ సంఘ సేవకులుగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ముద్ర వేసుకున్నారు బొల్లినేని దంపతులు. ఆ దంపతులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్పూర్తిగా అందరం కోరుకుందాం.

## గుడ్లూరు ఎంఇఓ-1 గా భాద్యతలు స్వీకరించిన శివ నాగేశ్వరరావు

### అభినందనలు తెలిపిన ఎస్.టీ.యూ




**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 14**

గుడ్లూరు మండల నూతన ఎంఇఓ-1(ఎఫ్.ఏ.సీ)గా కె.శివ నాగేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా నూతన ఎంఇఓ-1కు తొలుత కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈయన ఉలవపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ , గుడ్లూరు మండల ఇంచార్జ్ ఎంఇఓ-1 గా నియమితులయ్యారు. ఈ సంధర్భంగా ఎస్.టీ.యూ గుడ్లూరు మండల శాఖ సభ్యులు ఎంఇఓ-1 శివ నాగేశ్వరరావు ను తన కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలసి మండల శాఖ పక్షాన అభినందనలు తెలిపారు. ఎంఇఓ శివ నాగేశ్వరరావును కలసిన వారిలో ఎస్.టీ.యూ గుడ్లూరు మండల అధ్యక్షులు పీ.మునుస్వామి, జిల్లా సెక్రటరీ కందుల శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు వల్లెపు మురళి మరియు ఎస్.టి.యు కార్యవర్గ సభ్యులు ఎం.కోటేశ్వరరావు, పి.కోటేశ్వరరావు, ఎం.మాధవరావు, నల్లూరి ప్రసాదరావు, వెంకయ్య, సాధినేని శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శి కాపులూరి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## దశాబ్దాలుగా ప్రయాణికులకు నిలువ నీడలేని దర్శి గడియార స్తంభం సెంటర్

### డా,,గొట్టిపాటి లక్ష్మి చొరవతో వేగంగా బస్సు షెల్టర్ల నిర్మాణ పనులు



**దర్శి, పెన్ పవర్ ఆగస్టు 13**

దర్శి ప్రధాన కోడలి అయిన గడియార స్తంభం సెంటర్లో ఇక్కడి నుంచి నిత్యం వందల మంది ప్రయాణికులు పొదిలి వైపు, అద్దంకి వైపు దర్శి నుండి వినుకొండ వైపు ప్రయాణిస్తుంటారు.ఈ సెంటర్లో నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. ఇక్కడ కొన్ని దశాబ్దాలుగా ప్రయాణికులకు బస్సు షెల్టర్ లేక వర్షాలకు, ఎండలకు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దర్శి నుండిఅనేకమంది వలస రాజకీయ నాయకులు ఇక్కడి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా, మంత్రిగా పదవులు అనుభవించిన వారు ఉన్నారు. కానీ ప్రయాణికుల కష్టాలు తీర్చిన వారు ఎవరూ లేరు. ప్రస్తుతం టిడిపి ఇన్చార్జిగా ఉన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చొరవతో బస్సు షెల్టర్లు నిర్మాణ పనులను వేగంగా చేపట్టారు. ఈ నిర్మాణ పనులను చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## సబ్ జైల్ ను సందర్శించిన ఒంగోలు సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ.శ్యాంబాబు





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 14**

గిద్దలూరు సబ్ జైల్ ను సీనియర్ సివిల్ జడ్జ్, ఒంగోలు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ కె.శ్యాంబాబు బుధవారం సందర్శించారు. విచారణ ఖైదీలను వారి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి బెయిల్ అప్లికేషన్ వేసుకొనే హక్కు ఉందన్నారు.సబ్ జైల్లో ఖైదీలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమత లేని వారికి, వారి కేసులను వాదించటానికై ఉచితముగా న్యాయవాదిని పొందవచ్చునని, దానికి సంబంధించి సంబంధిత మండల లీగల్ సర్వీసెస్ కమిటీకి అర్జీ సమర్పించుకోవాలని తెలి పారు.న్యాయ మూర్తులు ' లీగల్ ఎయిడ్ న్యాయవాదిన సబ్ జైల్ ను సందర్శించినప్పుడు వారికి తమ సమస్యలను తెలుసుకోవచ్చని తెలియజేశారు. సందర్శన సమయంలో 14 మంది మగ విచారణ ఖైదీలు ' 4గురు ఆడ విచారణ ఖైదీలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరిండెంట్ యు. లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సిహెచ్ .పోలయ్య,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## దొనకొండ లోఘనంగా ఘర్ ఘర్ తిరంగ్గా యాత్ర

**దొనకొండ, పెన్ పవర్ ఆగస్టు 14**




దొనకొండ మండలంలో పలుచోట్ల హరి ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా దొనకొండ జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ ఎండిఓ ఆఫీసు కలుపుకొని బస్టాండ్ సెంటర్ రౌండ్ సర్కిల్ వేసి భారత్ మాతాకీ జై అంటూ 100 అడుగుల జాతీయ పతాకాన్ని ఊరేగింపుగా రైల్వే స్టేషన్ సమీపంలో నినాదాలతో ఉత్సాహంగా ఊరేగింపు చేశారు. దొనకొండ లో స్థానిక మండల అభివృద్ధి అధికారి వసంతరావు నాయక్, మండల తాహసిల్దార్ బి రమాదేవి, దొనకొండ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ సంపత్ కుమార్, మేజర్ పంచాయతీ సర్పంచ్ గ్రేస్ రత్నకుమారి దేవానంద్, మండల విద్యాశాఖ అధికారి ఎం సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు వివి రామాంజనేయులు, వారి ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థులు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు 100 అడుగుల జెండాను ఊరేగింపుగా ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 100 అడుగుల త్రివర్ణ పథకాన్ని ఊరేగింపుగా ఉత్సాహంగా మరియు స్వాతంత్ర సమరయోధులు సాధించిన మహోత్సవ కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జడ్పిటిసి పాల్గొన్నారు.

## భట్టిప్రోలు ఎంపీడీవోగా చంద్రశేఖర్

### -అభినందనలు తెలిపిన కార్యదర్శులు





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 14**

మండల కేంద్రమైన భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా గుమ్మా చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ ఎన్నికలకు ముందు బదిలీపై వెళ్లిన ఎంపీడీవో లను తిరిగి అదే మండలాల్లో పోస్టింగ్ ఇవ్వాలని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు గతంలో ఇక్కడ పనిచేసిన చంద్రశేఖర్ బుధవారం తిరిగి బాధ్యతలు చేపట్టారు. ఈయన ఎన్నికల సమ యంలో కృష్ణా జిల్లా మొవ్వ మం డలంలో ఎంపీడీవో గా పనిచేశారు. ఎన్నికల సమయంలో ఇక్కడకు బదిలీపై ఎంపీడీవో గా ప్రకాశం జిల్లా నుండి వచ్చిన జేబీవీ మల్లికార్జునరావు జూలై 31న ఉద్యోగ విరమణ చేశారు. అప్పటినుండి భట్టిప్రోలు ఇన్చార్జి ఎంపీడీవో గా పనిచేస్తున్న టి ఊహారాణి నుండి చంద్రశేఖర్ బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగాకార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, నూతన కార్యదర్శులు ఎంపీడీవో చంద్రశేఖర్ ను కలిసి, సత్కరించి, అభినందనలు తెలిపారు.

## జాతీయ జెండాలు పంపిణీ చేసిన గుమ్మా రాముడు

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 14**

గిద్దలూరు మండలంలో దేశభక్తితో ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటి పై జెండా ఎగరేయాలని భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ ఆదేశాలతో గిద్దలూరు మండలంలోని దిగువమెట్ట తండాలో బుధవారం నాడు ఇంటింటికి వెళ్లి జండాలను అందజేశారు 'ఆగస్టు 15న ఉదయం 8 గంటలకు ప్రతి ఇంటి పై జెండా ఎగరేయాలని వారందరి కి కూడా సూచనలు సలహాలు ఇచ్చినట్లు గిద్దలూరు తాలూకా బి జే పి కో కన్వీనర్ గుమ్మ రాముడు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విక్రం దిగోమెట్టచెంచు కాలనీప్రజలు పాల్గొన్నారు.



## గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి -ముగిసిన శిక్షణా తరగతులు

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 14:**

ప్రభుత్వం నిర్దేశించిన లేఅవుట్లలో నిలిచిపోయిన గృహ నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని మండల ప్రత్యేక అధికారి,జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం హనుమంతరావు సూచించారు. మండల ప్రజా పరిషత్ సమావేశాలలో గత మూడు రోజులుగా మండల పరిధిలోని కార్యదర్శులు,సర్పంచుల శిక్షణా కార్యక్రమాలు బుధవారం నాటితో ముగిశాయి.ఈ సందర్భంగా జరిగిన సభకు ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ప్రత్యేక అధికారి హనుమంతరావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు వందరోజుల యాక్షన్ ప్లాన్ ప్రకారం గృహ నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. సచివాలయం వారీగా ప్రతి వారానికి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని అందరూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలితా కుమారి,జెడ్పిటిసి తిరువీదుల ఉదయ భాస్కరి,ఈవోపీఆర్డి టి.ఊహారాణి,ఏఈ హౌసింగ్ రావూరి సౌమ్య,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ,పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.








# మునగతో సంపూర్ణ ఆరోగ్యం

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 14**







మునగ కాయలు రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా అనేక లాభాలున్నాయని పెద్దలు, నిపుణులు చెప్తున్నారు. పాలిచ్చే తల్లుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ అవసరమైన ఆరోగ్యాన్ని అందిస్తుంది. మునగ ఆకు, గింజలు కూడా పలు ప్రయోజనాలను మునగ చెట్లు కలిగి ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం. మునగ ఆకుల్లో రోజు శరీరానికి అవసరమయ్యే అమైనో ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిని బాడీ స్వయంగా ఉత్పత్తి చేయలేదు. ఇవి ప్రోటీన్ సంశ్లేషణ, కండరాల అభివృద్ధి, న్యూరోట్రాన్స్మిటర్ పనితీరుకు ముఖ్యంకాగా పూర్తి శ్రేయస్సుకు దోహదం చేస్తాయి. మునగ కాయలు పాల ఉత్పత్తిని పెంచడం ద్వారా పాలిచ్చే తల్లులకు మద్దతిస్తాయి. రక్త పోటు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు కంట్రోల్ చేయడం ద్వారా మధుమేహం నియంత్రించడంలో సాయపడుతుంది. మునగాకు తినడం వల్ల కంటి చూపు కూడా మెరుగుపడుతుంది. ఆకుల్లో 10.74 శాతం నుంచి 30.29 శాతం వరకు ప్రోటీన్ ఉంటుంది. ఇది కండరాల పెరుగుదల, టిష్యూ రిపేర్ కు ఎంతో ఉపయోగం అవుతుంది. అంతేకాదు ఎంజైములు, హార్మోన్ల ఉత్పత్తికి ప్రోటీన్ అవసరం. కాగా ఆరోగ్యకరమైన చర్మం, రక్తం, రోగనిరోధక వ్యవస్థల మెరుగైన పనితీరుకు సాయం చేస్తుంది. మునగాకులో ప్రోవి టమిన్ ఎ ( బీటా కెరోటిన్) అధికంగా ఉంటుంది. దీన్ని శరీరం విటమిన్ ఎ గా మార్చుకుంటుంది. కాగా ఈ విటమిన్ ఆరోగ్యకరమైన దృష్టి రోగనిరోధక పనితీరు, చర్మ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది అని నిపుణులు తెలుపుతున్నారు. ఇక వీటిలో ఉండే ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్.. రక్తపోటు, వాపు తగ్గిస్తూ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మునగాకులో ఒమేగా –6 ఫ్యాటీ యాసిడ్స్ కూడా అందిస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను కంట్రోల్ చేస్తూ హార్ట్ హెల్త్, బ్రెయిన్ పనితీరుకు మద్దతిస్తాయి. పూర్వం పెద్దలు ఎక్కువగా మునగాకు మునగకాయలు వాడి ఇప్పటికీ కంటిచూపు బాగా కనిపించేవాళ్ళు ఉన్నారు. ఈ కాలం పిల్లలు మునగాకు తినక అప్పుడే కంటి అద్దాలు వచ్చాయి. మునగాకు మునక్కాయలు తింటే దృష్టి లోపం మటుమాయమైపోతుందని పెద్దలు చెప్తున్నారు.

## దశదినకర్మకు హాజరైన ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 14**

పట్టణ పరిధిలోని వెంకటాద్రి పాలెం గ్రామంలో నవులూరి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు (చినబాబు) తల్లి సుశీలమ్మ ఇటీవల మరణించారు. బుధవారం వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై సుశీలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దివి శ్రీనివాస నాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రావూరి రామకోటయ్య, ఘట్టమనేని సుబ్బారావు, ఘట్టమనేని హరిబాబు ఇతరులు పాల్గొన్నారు.

## నగరం ఎస్సైగా బండ్ల భార్గవ్



**నగరం పెన్ పవర్ ఆగస్టు 14 :**

నగరం ఎస్సైగా బండ్ల భార్గవ్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఆయన పొన్నూరు రూరల్ ఎస్సై గా పని చేస్తూ బదిలీపై నగరం స్టేషన్ కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి కట్టడి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మండల ప్రజానీకం పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఎస్సై బండ్ల భార్గవ్ ను స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు.

## సంఘ విచ్ఛిన్నకర శక్తులను నిర్మూలించాలి

**బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత విజయలక్ష్మి**

**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 14**

సంఘ విచ్ఛిన్నకర శక్తులను అందరూ కలిసికట్టుగా ఉంటూ నిర్మూలించాలని బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. ఆజాద్ కి అమృత్ మహోత్సవంలో భాగంగా బుధవారం నాడు పొదిలి పట్టణంలో బెల్లంకొండ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించిన విజయలక్ష్మి మాట్లాడుతూ భారతదేశ ప్రజలు ఐక్యంగా ఉంటూ సుఖశాంతులతో వర్ధిల్లుతున్నారనే అక్కసుతో భారతదేశ నీకి ఇరుగుపొరుగు కొన్ని దేశాలు భారతదేశంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టాలనే కుట్రలు పన్నుతున్నాయని, వాటిని భారత ప్రజలు సమిష్టిగా తిప్పి కొట్టాలని ఆమె కోరారు పొదిలి పట్టణంలో విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శన ప్రజలకు ఎంతగానో ఆకట్టుకుంది విద్యార్థులు జాతీయ జండాలతో, దేశభక్తి గీతాలను ఆలపిస్తూ స్కూటర్లపై సాగించిన ర్యాలీ ప్రజలను ఎంతో ఆలోచింపజేసింది ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ శ్రీనివాసరావు, డైరెక్టర్ మద్దుల శ్రీనివాసులు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారపు శెట్టి నాయుడు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు, అసోసియేట్ ప్రొఫెసర్ ఝాన్సీ ప్రియా నాయుడు, ఎన్ దిబ్బారెడ్డి, లక్ష్మీ కుమారి, జి భార్గవ నాయుడు, ఎస్ అబ్దుల్లా, ఎస్ రఫీ తదితరులు పాల్గొన్నారు.




## కావలిలో తలసేమియా ఆసుపత్రి ఏర్పాటు హర్షణీయం -డాక్టర్ రమ్య



**కావలి పెన్ పవర్ ఆగస్టు 14**

కావలి లాంటి చిన్న పట్టణంలో తలసేమియా కేంద్రం ఏర్పాటు కావలి పట్టణానికే కాక పరిసర మండలాల ప్రజలకు, ప్రకాశం, కడప జిల్లాలలోని వ్యాధిగ్రస్తులకు ఒక వరమని చెన్నై అపోలో చిన్నపిల్లల రక్తసంభదిత వ్యాధుల నిపుణురాలు డాక్టర్ రమ్య ఉప్పుటూరి పేర్కొన్నారు. కావలి రెడ్ క్రాస్ ఆహ్వానం మేరకు ఆమె బుధవారం దాదాపు నిర్మాణం పూర్తి అయిన తలసేమియా డే కేర్ సెంటర్ ను సందర్శించి, రెడ్ క్రాస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ రమ్య మాట్లాడుతూ, తలసేమియా ఒక జన్యు సంబంధమైన వ్యాధిఅని,ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఉండే ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి నిలిచిపోవడాన్ని 'తలసేమియా' వ్యాధి అంటారని అన్నారు.బిడ్డకు జన్మనిచ్చే వారి వల్లే ఈ ప్రాణాంతక వ్యాధి సంక్రమిస్తుందని, దీనిద్వారా జన్యువాహకులైన తల్లిదండ్రులకు జన్మించే బిడ్డల్లో పాతిక శాతం మంది పుట్టకతోనే వ్యాధిగ్రస్తులయ్యే అవకాశం ఉందని వివరించారు. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5శాతం మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతుండగా, భారతదేశంలో మూడు కోట్ల యాభైలక్షలకు పైగా తలసేమియా బారినపడ్డారని గణాంకాలు చెబుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ వ్యాధిగ్రస్తులైన పిల్లలకు ప్రతీ 3 వారాలు లేదా నెలకొకసారి రక్తం ఎక్కించాలని అన్నారు. కావలి తలసేమియా కేంద్రం నిర్మాణం, రక్తకేంద్రం పనితీరు అద్భుతమని ఆమె పేర్కొన్నారు. తన సహకారం, సలహాలు ఈ కేంద్రానికి ఎల్లప్పుడూ అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ, ప్రముఖ రొటేరియన్ అనికేపల్లి రమేష్ రెడ్డి భారీ విరాళం మరియు పట్టణ వధాన్యుల సహకారంతో దాదాపు 50 లక్షల రూపాయల వెచ్చించి ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ శ్రీధర్ స్వచ్ఛందంగా ప్రధాన వైద్యాధికారిగా ఉండడానికి అంగీకారం తెలిపారని అన్నారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి. రవిప్రకాష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 15వ తేదీ నుండి తలసేమియా వ్యాధి ఉన్న బాలలకు ఉచితంగా రక్తమార్పిడి ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రెడ్ క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి,తలసేమియా కేంద్రం కన్వీనర్ కె. హరినారపరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్, నిర్వహణ కమిటీ సభ్యులు సౌందర్యదీపిక, నందనవనం సీతాలక్ష్మి, బెజవాడ ప్రసన్న కుమార్, ఐ రాజశేఖర్,టీం సేవియర్స్ ప్రణీత్, భార్గవ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య ఉప్పుటూరి ని ఘనంగా సత్కరించారు.

# ఆయుష్మాన్ భారత్ డిజిటల్

## మిషన్ సేవలకు గిద్దలూరు -ప్రభుత్వ ఆసుపత్రికి అవార్డు -డాక్టర్ సూరిబాబు

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 14**



ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ సేవలకు గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి స్వాతంత్ర దినోత్సవ అవార్డు లభించిందని ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సూరి బాబు తెలిపారు. మనదేశంలో భారత పౌరులందరి ఆరోగ్య స్థితిగతులను ఎలక్ట్రానిక్ ఎలక్ట్రానిక్ రూపంలో భద్రపరిచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆరోగ్య సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ' రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న విషయం విధితమే. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ సేవలో భాగమైన ఎలక్ట్రానిక్ హెల్త్ కార్డు నిర్వహణలో జాతీయస్థాయిలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందని. ' స్కాన్ అండ్ షేర్ నిర్వహణలో రెండవ స్థానంలో నిలిచిందన్నారు డాక్టర్ సూరి బాబు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ సేవలను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రోత్సాహకరంగా జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఆస్పత్రులను డైరెక్టర్ నేషనల్ హెల్త్ మిషన్ జిల్లాకు ఒక ప్రభుత్వ ఆసుపత్రి చొప్పున ' ఆ ఆసుపత్రిలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్స్ మిషన్ సేవలను నిర్వహించిన నోడల్ ఆఫీసర్లను ఎంపిక చేసి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు ఇవ్వడానికి నిర్ణయించారని. ప్రకాశం జిల్లా కు సంబంధించి జిల్లా స్థాయిలో ప్రాంతీయ ఆసుపత్రికి గిద్దలూరు కు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ సేవల నిర్వహణలో వరుసగా రెండో సంవత్సరం జిల్లాస్థాయి అత్యుత్తమ ఆసుపత్రిగా ఎంపిక చేసి ఈ సేవలను నిర్వహించిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు కు కలెక్టర్ చేతుల మీదుగా ఒంగోలులో నిర్వహించు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో అవార్డును స్వీకరించడానికి ఎంపిక చేశారన్నారు. ఈ సందర్భంగా పలువురు పుర ప్రముఖులు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు' సిబ్బంది సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు కు అభినందనలు తెలియజేశారు.

## రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవు

**పొదిలి ఎస్ ఐ కోటయ్య**



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 14**

రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ జి కోటయ్య హెచ్చరించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం పొదిలి పట్టణంలో ఎస్ ఐ కోటయ్య వాహనాల తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా రోడ్డు నియమ నిబంధనలను అతిక్రమించి నడుపుతున్న వాహనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు వాహనాలపై తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నెంబర్లు ఉండాలి తప్ప, వాటి స్థానంలో ఎటువంటి చిత్రాలు గాని రాతలు గాని ఉండకూడదని ఎస్ ఐ కోటయ్య చెప్పారు అలాగే కంపెనీల సైలెన్సర్లను మాత్రమే వాహనాలకు వినియోగించాలని, అలా కాకుండా సైలెన్సర్లను మార్చి ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా పెద్ద శబ్దాలు చేస్తూ మోటారు సైకిళ్లను నడపడం నేరమన్నారు అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ కోటయ్య హెచ్చరించారు వాహనాల తనిఖీ కార్యక్రమంలో ఎస్సై కోటయ్య తో పాటు పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## గుడ్లూరు సీ.ఐను మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 14**

గుడ్లూరు సర్కిల్ సీఐ గా భాద్యతలు స్వీకరించిన మంగారావు ను బుధవారం ఎం.ఆర్.పీ.ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా స్థానిక సర్కిల్ కార్యాలయంలో కలిశారు. ఈ సంధర్భంగా ఆయనను వారు శాలువాతో సత్కరించి, పలు విషయాల గురించి సీఐ తో చర్చించారు. సీఐ ను కలసిన వారిలో కందుకూరు నియోజకవర్గ ఇంచార్జి గౌడపేరు కృష్ణ మాదిగ, గుడ్లురు మండల అధ్యక్షులు గౌడపేరు దానియేలు మాదిగ అలాగే కందుకూరు నుంచి గౌడపేరు మహేష్ మాదిగ, అక్కిలిగుంట సాయి మాదిగ, కోలుకులూరి అమోష్ మాదిగ, గౌడపేరు తిరుపాలు మాదిగ తదితరులు ఉన్నారు.



# అంబేద్కర్ గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్ మోహన్ రెడ్డికి లేదు

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
-కులాలు మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జగన్ చేస్తున్నారు
-ఫేక్ ప్రచారాలతో వైఎస్ఆర్సీపీ మరోసారి బుద్ధి బయటపెట్టింది
-గత ఐదేళ్లలో నా ఎస్సీలు అని పదే పదే చెప్పడం తప్ప దళితులకు చేసింది శూన్యం
-జగన్ ప్రభుత్వంలోనే దళితులకు రక్షణ లేకుండా పోయింది
-దళిత బిడ్డ డాక్టర్ సుధాకర్ ను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డిది
-డ్రైవర్ సుబ్రమణ్యం ను చంపి డోర్ డెలివరీ చేసింది వైసీపీ ఎమ్మెల్సీ కాదా?

**పెన్ పవర్ ,ఆగస్టు 14, అద్దంకి**

వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలపై విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ది చెప్పినా%లల% ఆ పార్టీ నేతల తీరు మారలేదని అన్నారు. దళిత బిడ్డలకు న్యాయం చేయలేని జగన్ మోహన్ రెడ్డి అంబేద్కర్ పేరుతో కుల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. పేరుకు అంబేద్కర్ విగ్రహం పెట్టి పెద్ద పెద్ద అక్షరాలతో తన పేరు రాయించుకుని తన ప్రచార పిచ్చిని చాటుకున్నట్లు తెలిపారు. అంబేద్కర్ పేరు కన్నా జగన్ పేరు పెద్దదిగా ఉండడం గమనించిన అంబేద్కర్ అభిమానులు జగన్ పేరు తొలగించి ఉండవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు. దాన్ని నేడు ఫేక్ జగన్ రెడ్డి ఫేక్ వార్తలు సృష్టించి టీడీపీ, ప్రభుత్వంపై బురద చల్లేందుకు యత్నిస్తున్నాడని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుకు హామీ ఇచ్చినా జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత హడావిడిగా అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. మహనీయుడు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో కూడా జగన్ బ్యాచ్ అండ్ కో చేతి వాటం ప్రదర్శించినట్లు చెప్పారు. రూ. 177 కోట్ల బడ్జెట్ ను రూ. 404 కోట్లకు పెంచి రూ. 250 కోట్లకు పైగా కొట్టేసిన మాట నిజం కాదా జగన్ రెడ్డి అని ప్రశ్నించారు. జగన్ కు ఉన్న ప్రచార పిచ్చి కారణంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని రద్దు చేసి తన పేరు పెట్టి అంబేద్కర్ ను అవమానించిన వ్యక్తి జగన్ రెడ్డి.

జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా రాష్ట్రంలో సుమారు 6,035 మంది దళితులపై దాడులు జరిగాయి, 33 మంది దళితులు హత్యకు గురయ్యారు. ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం జగన్ హయంలో దళితులపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ 7 వ స్థానంలో నిలిచింది అంటే దళితులకు జగన్ మోహన్ రెడ్డి ఎలాంటి ప్రాధాన్యత ఇచ్చారో అర్థం చేసుకోవచ్చు. కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు దళిత బిడ్డ డాక్టర్ సుధాకర్ పై పిచ్చివాడనే ముద్రవేసి చంపించింది జగన్ ప్రభుత్వం. సాక్ష్యాత్తు వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు, దళితుడు అయిన తన డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేస్తే ఎలాంటి చర్యలు చేపట్టలేదు జగన్ రెడ్డి. మద్యం రేట్ల పెంపు పై ప్రశ్నించినందుకు చిత్తూరు జిల్లా యువకుడు ప్రకాశ్ ను చంపేశారు. ఇలాంటి ఘోరాలు చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి.. తెలుగుదేశం పార్టీ పై విష ప్రచారం చేయడం హాస్యాస్పదమని" మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇంత మంది దళితులను పొట్టన పెట్టుకున్న జగన్ కు అంబేద్కర్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# బీసీ కాలనీలో యాంటీ లార్వా కార్యక్రమం







**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 14**

మండల కేంద్రంలోని బీసీ కాలనీలో యాంటీ లార్వా కార్యక్రమంలో భాగంగా బుధవారం వైద్య సబ్ యూనిట్ అధికారి సిహెచ్ రమేష్ మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ నీటి నీటి నిలువ ఉన్న తొట్లను, డ్రమ్ములను ఖాళీ చేశారు, అనంతరం నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఏబేట్ ద్రావణాన్ని పిచ్చి కారి చేశారు, స్థానిక ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు వైద్య సిబ్బంది తెలియ చేశారు, ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఉన్నట్లయితే దోమలు వ్యాపించి అనేక జబ్బులకు కారణం అవుతాయని తెలియజేశారు, ఫ్రైడే డ్రై డే పాటించాలని తెలియజేశారు తద్వారా దోమల వల్ల వచ్చే వ్యాధులను అరికట్టేందుకు వీలుంటుందని మరి ముఖ్యంగా మలేరియాను డెంగ్యూను వ్యాధులను నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందన్నారు అనంతరం బీసీ కాలనీ మహిళలకు పిల్లలకు పెద్దలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం అంగన్వాడి కేంద్రం సెంటర్ కోడ్ 412 సందర్శించి ఆహార పదార్థాలను మరియు, నీటిని పరిశీలించారు అంగన్వాడీ కార్యకర్త పి, మల్లేశ్వరి దేవికి తగు సూచనలు సలహాలు వైద్య సిబ్బంది తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిహెచ్ రమేష్,మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్, ఏఎన్ఎం పద్మావతి, ఆశా వర్కర్లు సుకన్య, రాణి, అంగన్వాడి టీచర్ మల్లేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు అర్బన్ సిఐగా సురేష్

### రూరల్ సీఐగా రామకోటయ్యలు భాద్యతలు స్వకరణ







**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్ట్ 14**

గిద్దలూరు అర్బన్ సిఐ గా కె సురేష్ 'రూరల్ సిఐ గా జె రామకోటయ్య లు బుధవారం నాడు భాద్యతల ను స్వీకరించారు ముందుగా స్టేషన్ సిబ్బంది ఇరువురు సిఐ లకు పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు అనంతరం వారు సాంప్రదాయ బద్దంగా పూజాకార్యక్రమాలు నిర్వహించి భాద్యతలు స్వీకరించారు

## స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 14**



కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పర పాలకుల దాస్య శ్రుంఖలాల కింద భారతదేశం నలిగిపోతుంటే వందేమాతరం అనే విప్లవ నినాదంతో ఎందరో మహనీయుల బలిదానాలతో, ఎందరో త్యాగమూర్తుల ప్రాణత్యాగాలతో భారతదేశానికి 1947 ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్యాన్ని ప్రకటించారన్నారు. దేశం పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగేలా ప్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. ఆ మహాత్ముల, ఆ మహనీయుల చరిత్రలు ఈ తరం వారికి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## జాతీయ జెండాను ప్రతి ఇంటి పైన జెండా ఎగరవేయాలని పెద్ద



**దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 14**

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సురవరం వీరారెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాలు మేరకు జిల్లా బిజెపి అధ్యక్షులు పీవీ శివారెడ్డిగారి సూచనల మేరకు బుధవారం మండలంలోని రామ చంద్ర కోట గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సురవరం వీరా రెడ్డి మాట్లాడుతూ. జాతీయ జెండాను ప్రతి ఇంటి పైన జెండాను ఎగిరేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెన్న లక్ష్మిరెడ్డి, కిషన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంబటి అల్లు రెడ్డి బిజెపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం దిశగా ఏ.పి పంచాయతీరాజ్



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 14**

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా జనసేన పార్టీ కూటమి ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థను పటిష్టం చేస్తున్నదని వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వూసా రాజేష్ అన్నారు.బుధవారం స్థానిక విలేకరులతో రాజేష్ మాట్లాడుతూ పంద్రాగస్టు సందర్భంగా గ్రామపంచాయతీలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు కొరకు గతంలో కంటే భిన్నంగా,నిధులను భారీగా పెంచి,ఘనంగా వేడుకలు నిర్వహించేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఘనంగా వేడుకలు ఏర్పాట్లు చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారని, వేమూరు నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలలోనున్న గ్రామపంచాయతీ సర్పంచులు కార్యదర్శులు స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని రాజేష్ కోరారు.గ్రామ సర్పంచులు చొరవ చూపి స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను కూడా ఈ కార్యక్రమాలకు సాదరంగా ఆహ్వానించి గౌరవించాలని, అదే విధంగా స్కూల్ పిల్లలను బాలబాలికలను కార్యక్రమానికి రప్పించి జాతీయ గీతాలాపన జరిపించాలని రాజేష్ కోరారు.

## బెల్లంకొండ విజయలక్ష్మి కి ఘన సత్కారం




**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 14**

బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి కి బుధవారం నాడు ఘన సత్కారం లభించింది ఆమె పొదిలి మానవత స్వచ్ఛంద సంస్థలో సభ్యత్వం తీసుకున్న సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు విజయలక్ష్మిని శాలువతో ఘనంగా సత్కరించి, సాదరంగా తమ సంస్థలోకి స్వాగతం పలికారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా సమాజ సేవ చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ ఆశయం తనకు ఎంతగానో నచ్చిందన్నారు అందువల్లనే ఆ సంస్థలో సభ్యురాలుగా చేరి తన వంతు సమాజ సేవకు తోడ్పడాలనే లక్ష్యంతో సమస్తలో సభ్యత్వం తీసుకోవడం జరిగిందని విజయలక్ష్మి చెప్పారు విజయలక్ష్మిని సత్కరించిన కార్యక్రమంలో సమస్త కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి శ్రీదేవి, కళ్ళం వెంకట సుబ్బారెడ్డి, టెక్కలి శేషగిరిరావు, కే ఎల్లమందరెడ్డి, బండి అశోక్, సామంతపూడి నాగేశ్వరరావు, నారాయణరెడ్డి, సోమిశెట్టి చిరంజీవి, తానికొండ వెంకట్రావు, షేక్ బాజీ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్యంపై ముగిసిన శిక్షణా తరగతులు



**గిద్దలూరు. పెన్ పవర్ ఆగస్టు 14**

పారిశుధ్యం పై శిక్షణా తరగతుల కార్యక్రమంలో భాగంగా చివరిరోజు గిద్దలూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో విస్తరణ అధికారి చెన్నరావు మాట్లాడుతూ యల్.యి.డి. లైట్ల ఉపయోగాల గురించి అలాగే యల్.యి.డి. లైట్ల (లైట్ ఎమిట్టింగ్ డయోడ్) అంటే వెలుతురు పంపించే పరికరం. ఇది ఒక విధమైన సెమీకండక్టర్ పరికరం, ఇది విద్యుత్ ప్రవాహం ఇచ్చినప్పుడు కాంతిని వెలికితీయడంలో సహాయపడుతుంది. సాధారణ బల్బులు కంటే తక్కువ శక్తిని వినియోగిస్తూ ఎక్కువ కాలం పనిచేస్తాయి. ఎల్ ఈ డి లు ప్రస్తుతం వివిధ రంగాల్లో విస్తృతంగా ఉపయోగిస్తారు, ముఖ్యంగా లైటింగ్, డిస్ప్లే ప్యానల్స్, సిగ్నల్స్ మొదలైన వాటిలో. వీటి ఉత్పత్తి ప్రక్రియలో విషపూరిత పదార్థాలు కూడా తక్కువగా ఉంటాయి అని అన్నారు అలాగే ఎల్ ఈ డి లు కాంతిని కూడా చాలా సమర్థవంతంగా ఉత్పత్తి చేస్తాయి, అందువల్ల ఇవి సాధారణంగా ఇంధన - సమర్థవంతమైన ' పర్యావరణ అనుకూలమైన పరికరాలుగా పరిగణించబడతాయి అని వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు డి. విజయ , స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ గుర్రం బాబురావు, గ్రామ సర్పంచలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల త్యాగం మరువలేనిది



**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 14**

ఆజాదీ కా అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు దేశభక్తిని చాటేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని చర్చి సెంటర్ నందు పేస్ ఇంజనీరింగ్ కళాశాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 700 మీటర్ల జాతీయ జెండా ర్యాలీని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా,ఒంగోలు శాసన సభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన రావు తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆజాదీ కా అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు దేశభక్తిని చాటేలా వాడవాడలా ఈ నెల 9వ తేదీ నుండి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు.హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా యువతలో ముఖ్యంగా విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేలా జిల్లా వ్యాప్తంగా తిరంగా సెల్ఫీ పాయింట్స్,తిరంగా సిగ్నేచర్ క్యాంపెయిన్,తిరంగా యాత్రలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ తిరంగా కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒంగోలు శాసన సభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ,ఆజాదీ కా అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకొని యువతలో దేశభక్తిని పెంపొందేలా పెద్ద ఎత్తున హర్ ఘర్ తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు..అందులో భాగంగానే బుధవారం పేస్ ఇంజనీరింగ్ కళాశాల వారు 700 మీటర్ల జాతీయ జెండా తో ర్యాలీని నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావటంలో సమర యోధులు ఎంతో కృషి చేశారని,ఎన్నో త్యాగాలను చేశారని గుర్తు చేశారు.వారి త్యాగాలను, కృషిని



స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు.హర్ ఘర్ తిరంగా లాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి భారతీయ పౌరుడూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ ర్యాలీ చర్చి సెంటర్ నుండి రిమ్స్ హాస్పిటల్ వరకు నిర్వహించగా, ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు,విద్యార్థులు, ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొని భారత్ మాతాకీ జై.హర్ ఘర్ తిరంగా అంటూ నినదిస్తూ మువ్వెన్నల జెండా చేత బట్టి ముందుకు సాగారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషదారణ తో విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొనడం ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి ఉషారాణి,సెట్నల్ సిఈఓ లోకేశ్వర రావు, హర్ ఘర్ తిరంగా నోడల్ అధికారి రవి కుమార్,పేస్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ మటన్ వ్యాపార సంస్థలు మూసివేయాలి

### పంచాయతీ ఈవో బ్రహ్మయ్య


**పెన్ పవర్, కంభం ఆగస్టు 14**




కంభం పంచాయతీ పరిధిలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ పండుగ సందర్భంగా గురువారం చేపలు చికెన్ మాంసం విక్రయించే వ్యాపారస్తులు మూసివేయాలని పంచాయతీ ఈవో బ్రహ్మయ్య తెలిపారు. చట్టాలను ఉల్లంఘించి ఎవరైనా మాంసం విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కావున ప్రజలందరూ పంచాయతీ అధికారులకు సహకరించాలని కోరారు. పై నిబంధనలు అన్ని గ్రామాలకు కూడా వర్తిస్తాయన్నారు. కావున వ్యాపారులు ప్రజలు సహకరించాలని కోరారు.

# వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### ప్రతిష్ట మహోత్సవంలో పూజలు నిర్వహించిన వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్







**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 14**

కనిగిరి నియోజకవర్గం హనుమంతలపాడు మండలంలోని ఎలికావారి పల్లి గ్రామంలో బుధవారం శ్రీసీతారామ, లక్ష్మణ, హనుమత్ సమేత గణపతి, నాభిశిల, శీతలాంబ, శిఖరకలశ నూతన విగ్రహ ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం వైకాపా ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ కు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. పూజా కార్యక్రమాల సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించిన ఊరేగింపు మహోత్సవములో దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీ కన్వీనర్, ఏఎంసీ డైరెక్టర్ కస్థాల బాలాజీ, వైసీపీ నాయకులు ఆదినారాయణరెడ్డి, వణుకూరి రామిరెడ్డి, మారెళ్ల వెంకటేశ్వర రెడ్డి, గురు ప్రసాద్, వంట్రా గురవయ్య, ఎలికా తిరుపతయ్య, ఎలికా శ్రీనివాసులు, ఎలికా వెంకటేశ్వర్లు, నేలపనేని నాగేంద్ర బాబు, వంట్రా వెంకట నారాయణ, నాగిరెడ్డి పల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ వాహనాలను తనిఖీ చేసిన దర్శి సీఐ వై. రామారావు

**దర్శి, పెన్ పవర్ ఆగస్టు 14**

దర్శి గడియార స్తంభం సెంటర్ నందు సరైన నెంబర్ ప్లేట్లను లేని వాహనాలను తనిఖీ చేసి వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన దర్శి సిఐ వై. రామారావు అనంతరం వాహనదారులకు హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి ఎస్ సుమన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# బేస్తవారిపేటలో ఎన్ హెచ్ హైవే (544%) విస్తరణ పనులు వేగవంతం

## మెయిన్ రోడ్డు వెంట ఉన్న ఇండ్ల స్థలాల యజమానులతో సబ్ కలెక్టర్ ముఖాముఖి







**బేస్తవారిపేట,పెన్ పవర్ ఆగస్టు 14**

ప్రకాశం జిల్లా కలెక్టర్ చొరవతో అనంతపూర్ టు అమరావతి నేషనల్ హైవే 544 డి రోడ్డు మార్గంలో బేస్తవారిపేట పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకుసమస్యకు మార్కాపురం సబ్-కలెక్టర్ రాహుల్ మీనా బుధవారం పట్టణ ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.గిద్దలూరు నియోజకవర్గంలోని, బేస్తవారిపేట పట్టణంలో మెయిన్ రోడ్డు నో స్టేట్ హైవే అధికారులు నిర్మించారు కానీ సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయడంలో గృహ యజమానులు అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో రోడ్డును అస్తవ్యస్తంగా ఏర్పాటు చేశారు. సర్వీసు రోడ్డు లేకపోవడంతో ఇటీవల తరచుగా జరుగుతున్న ప్రమాదాల విషయమై ప్రజలతో ప్రస్తావించడం జరిగినది.. దీనికి సంబంధించి రోడ్డుకు మధ్యభాగం నుండి ఇరువైపులా 50 అడుగుల అవసరమని భూసేకరణ చేస్తామని,దీనికి సంబంధించి బాధితులకు ప్రభుత్వం వారు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.ఏమైనా సమస్యలు ఉంటే అధికారులతో మాట్లాడవలసినదిగా మార్కాపురం సబ్-కలెక్టర్ తెలిపారు. అతి త్వరలో పనులు ప్రారంభించాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు వ్యాపారస్తులు బేస్తవారిపేట పట్టణంలోని హైవే రోడ్డుకు ఇరువైపుల ఉన్న భారీ గేట్లను తొలగించి మధ్యలో డివైడర్ వేయాలని వేయవలెనని కోరారు అందుకు సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామనితెలియజేశారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులను వెంటనే అతి తొందరలో కనులు ప్రారంభిస్తామని తెలియజేశారు.ఈ సమావేశానికి మండల రెవెన్యూ అధికారులు మరియు నేషనల్ హైవే అథారిటీ అధికారులు ప్రజలు హైవే రోడ్డు ప్రక్క వ్యాపారస్తులు పాల్గొన్నారు.ఈ విషయానికి సంబంధించి జిల్లా కలెక్టర్ చొరవపట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హజ్ యాత్రకు దరఖాస్తుల ప్రారంభం

## తెలుగుదేశం మైనారిటీ నేత రసూల్ వెల్లడి

**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 14**



హజ్ యాత్ర చేయదలుచుకునే ముస్లిం మైనార్టీలు అందుకోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్ మహమ్మద్ చెప్పారు ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్ళేందుకు అనుమతి లభించిన వారికి కావలసిన సదుపాయాలన్నీ ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ విభాగం సమకూర్చేందుకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు హజ్ యాత్రకు వెళ్లే వారికి ఎటువంటి ఆటంకం లేకుండా చూసేందుకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగపు అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, రాష్ట్ర మైనారిటీ మంత్రివర్యులు ఎన్ ఎమ్ డి ఫరూక్, శాసనమండలి మాజీ చైర్మన్ ఎం ఏ షరీఫ్ తదితరులు గట్టి కృషి చేస్తున్నారని రసూల్ మహమ్మద్ చెప్పారు ఈ అవకాశాన్ని ముస్లిం మైనార్టీలు సద్వినియోగపరచుకోవాలని రసూల్ మహమ్మద్ కోరారు.


# పొదిలిలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ప్రదర్శన




**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 14**

పొదిలిలో బుధవారం నాడు హర్ఘర్ స్థిరంగా ప్రదర్శన ఘనంగా జరిగింది ఆజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా స్టెప్ మరియు జిల్లా యువజన సంక్షేమ శాఖ తోపాటు హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన నిర్వహించారు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా సాగింది ఈ సందర్భంగా ప్రదర్శనలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ భారతదేశ సమైక్యతకు సమగ్రతకు కాపాడే విధంగా అందరూ గట్టి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్, తార వాణి, స్టెప్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, షేక్ రాజిక్, అధ్యాపకురాలు షేక్ సఖి నాభి, ఎం రాంబాబు, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొదటి సంవత్సరం డిగ్రీ ఫలితాలలో శ్రీవాణి,పద్మావతి కళాశాలల విద్యార్థుల విజయం



**పలమనేరు ఆగస్టు 14, పెన్ పవర్**

జనవరి 2024లో జరిగిన డిగ్రీ ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో యూనివర్సిటీ స్థాయిలో శ్రీవాణి,పద్మావతి కళాశాలల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు. ఈఫలితాలలో బిఎస్సి కంప్యూటర్ సైన్స్ నందు 88శాతం, బీకాం కంప్యూటర్స్ నందు మౌనిక 95,రజియా సుల్తాన్ 93,అంజలి 93,గిరిజ 92 ,కార్తిక్ 88,బిఓసి హార్టికల్చర్ నందు స్టెఫీ 95,లయ 93శాతం సాధించారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ ఫలితాలలో మొత్తం 72 డిస్టింక్షన్లు,64 ప్రథమ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.అత్యధిక శాతం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సి.పి.శ్రీవాణి మరియు అధ్యాపకులు విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు.

# ముగిసిన గ్రామ సర్పంచ్‌లకు శిక్షణ తరగతులు

**బెల్లంకొండ ఆగస్టు 14 పెన్ పవర్**

బెల్లంకొండ మండలం లోని అన్ని గ్రామ పంచాయితీలలో సుపరిపాలన అందించే విధముగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఎంపీడీవో వెంకట్ రెడ్డి అన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆదేశములు మేరకు సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు కు నిర్వహిస్తున్న మూడు రోజుల రిఫ్రెషర్ శిక్షణ తరగతులు ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయితీలో వీధిలైట్లు నిర్వహణ పై తీసుకోవలసిన విధానాలపై పలు సూచనలు చేసినారు. అలాగే గ్రామపంచాయతీలో అభివృద్ధికి ఎలా సంపద సృష్టించు కోవాలో తెలియజేశారు. అలాగే గ్రామ అభివృద్ధికి ఎలాంటి పనులు చేపట్టాలి పన్నుల వసూళ్లు పై ఆయన పలు సూచనలు కార్యదర్శులకు తెలియజేసినారు. పరిపాలన విధముగా తీసుకోవలసిన నిర్ణయాలు విధివిధానాలు తదితర అంశములపై ఆయన కూలంకషంగా వివరించారు. అలాగే ఆగస్టు 15వ తేదీన జెండా వందనం కార్యక్రమం ఏ విధముగా చేపట్టాలి అనే విషయం పైన కూడా కార్యదర్శులకు పలు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, పంచాయితీల విస్తరణ అధికారి, పంచాయితీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు అధికారి పాల్గొన్నారు.




# 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం పలికిన కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి




**కావలి పెన్ పవర్ ఆగస్టు 14**

100 అడుగుల ఎత్తులో కావలి పట్టణంలో నెలకొల్పబోతున్న జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం పిలుపునిచ్చారు. కావలి టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో శాసనసభ్యులు కావ్య మాట్లాడుతూ, ఆగస్టు15వ తేదిన స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉదయం 10.30 గంటలకు ఈ జెండాను ఆవిష్కరించనున్నామని తెలిపారు. కావలి పట్టణానికి ఒక గుర్తింపు తీసుకురావడానికి, విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెంపొందేలా ఈ స్థూపాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ ప్రదేశాన్ని సందర్శించేలా ఐ లవ్ కావలి అంటూ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయడం కూడా జరిగిందని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, జాతిపిత మహాత్మా గాంధీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లాకు చెందిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, గాన గంధర్వుడు ఎస్పి బాల సుబ్రహ్మణ్యం, జాతీయగీతం రచయిత రవీంద్ర నాథ్ ఠాగూర్, మా తెలుగుతల్లి గేయ రచయిత శంకరం బాడి సుందరాచారి, వందేమాతరం గీతం రచయిత బకిమ్ చంద్ర చటర్జీ, మిస్సైల్ మ్యాన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాతీయ జెండా రూప కర్త పింగళి వెంకయ్య, మొదటి తెలుగు ప్రధాని పీవి నరసింహారావు, భారతీయ సామాజిక కార్యకర్త మహాత్మా జ్యోతి రావు పూలే, ప్రముఖ సంఘ సేవకురాలు మథర్ థెరిస్సా, ఆంధ్ర రాష్ట్రం కోసం కృషి చేసి అశువులు బాసిన పొట్టి శ్రీరాములు, భారత దేశ నాల్గవ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మాజీ రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డి ఫొటోలతో పాటు, కావలి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిన 1955 నుండి నేటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేలు బత్తిన రామకృష్ణారెడ్డి, ఎల్లంపల్లి పెంచలయ్య, జి. సుబ్బులు నాయుడు, గొట్టిపాటి కొండపనాయుడు, కలికి యానాది రెడ్డి, పాతళ్లపల్లి వెంగలరావు, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాగుంట పార్వతమ్మ, బీద మస్తాన్ రావు, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఫోటోలను, కావలి ప్రముఖులైన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి, కావలి ప్రాంతానికి చెందిన ప్రముఖ సినీ నటులు రాజనాల కాలేశ్వర రావు, తదితర ఫొటోలతో గ్యాలరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ జెండా ఏర్పాటు చేసే ప్రదేశంలో మంత్రి నారా లోకేష్ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అమృత్ పథకం పైలాన్ స్థాపించడం జరిగిందని, వైసీపీ ప్రభుత్వ హయాంలో దానిని రాత్రికి రాత్రి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. కూల్చిన చోటనే నిర్మించాలనే ఉద్దేశ్యంతో జాతీయ జెండా స్థూపాన్ని నిర్మించాడానికి తలపెట్టడం జరిగిందన్నారు. వాటర్ ఫాల్, కలర్ ఫుల్ లైటింగ్, సిట్టింగ్ పాయింట్ లతో కావలి కి ఒక ఐకానిక్ ప్లేస్ గా నిలవబోతున్నదని తెలిపారు.వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పెద్ద ఎత్తున పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, పోతుగంటి అలేఖ్య, కుందుర్తి కిరణ్, ఆలా శ్రీను, జనిగర్ల మనోహర్, జంపాని ప్రసాద్, విక్రమ్ రెడ్డి, అల్ హర్, ఏ.వెంకటేశ్వర్లు, పులి రమేష్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు




**కావలి పెన్ పవర్ ఆగస్టు 14**

కావలి పట్టణంలో స్థానిక పాత ఊర్లో ఉన్న మున్సిపల్ పాఠశాలలో ఎన్సిసి విద్యార్థులు బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు పురపాలక సంఘ ఉన్నత పాఠశాల కావలి పురవీధులలో "బోలో భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి తమ దేశభక్తిని చాటుకున్నారు .ర్యాలీ ముగింపు సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు ఎన్సిసి క్యాడెడ్స్ ను ఉద్దేశించి ప్రసంగిస్తూ మీరు నిర్వహించిన ఈ ర్యాలీ వల్ల పట్టణ ప్రజలలో దేశం పట్ల అవగాహన, చైతన్యం ,దేశభక్తి పెంపొందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమములో పట్టణ రాజకీయ నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు. తిరువీధి ప్రసాదు ,ఎన్సిసి అధికారి మస్తాన్వలి, ఉపాధ్యాయులు మధుసూదన్, దయాలత, రోశయ్య ,కృష్ణవేణి, శిరీష, సుజాత ,సునందిని, రమేష్ ,శివ లీల ,సామాజిక కార్యకర్త మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిపాడులో సర్వసభ్య సమావేశం


**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 14**

మద్దిపాడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, ఎంపీటీసీలు,అధికారులు, పాల్గొన్నారు. దొడ్డవరప్పాడు వెటర్నరీ సర్జన్ డాక్టర్ సి.మాధవి మాట్లాడుతూ సబ్సిడీ ద్వారా పశువులు మేకలు కోళ్లు కొనుగోలు చేయవచ్చని,పశువుల దాన, పశువులకు భీమా కూడా చేసేందుకు ప్రభుత్వం ముందు ఉందని తెలిపారు.విద్యుత్ స్తంభాల విరిగిపోయాయని రాచావారిపాలెం సర్పంచి అన్నారు.తరచూ కరెంటు పోతుందని సీతారాంపురం సర్పంచ్ అనడంతో విద్యుత్ శాఖ ఏ ఈ.ఆర్ ఆర్.చెన్నారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తామని,విరిగిపోయిన స్తంభాలను గుర్తించి వాటి స్థానంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని,సబ్సిడీ ద్వారా మూడు కిలోవార్డ్స్ సోలార్ కరెంటు బిగించుకున్నట్లయితే మీరు వాడుకోగా మిగిలినది సమస్త కొనుగోలు చేస్తుందని, వివరాలకు విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.ఎం ఈ ఓ.ఎం వి ఆర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఈ సంవత్సరం పాఠశాలల్లో విద్యార్థులు తగ్గారని, విద్యార్థులను బడిలో చేర్పించే కార్యక్రమం చేపట్టాలని అన్నారు.విద్యార్థులకు బ్యాగులు,కిట్లు,డొక్కా సీతమ్మ, మధ్యాహ్నం బడి భోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మండల రెవిన్యూ సీనియర్ సహాయకులు ఎం.వి. నాగేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న రెవిన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని,ఇంకాఏమైనా సమస్యలతో ఉంటే మండల రెవెన్యూ




ఆఫీసులో సంప్రదించాలని అన్నారు. గడియపూడి బరియల్ గ్రౌండ్ ప్రాసెస్ లో ఉన్నదని తెలిపారు. ఐసిడిఎస్ కార్యకర్తలకు 15వ తేదీ లోపు బియ్యం సరుకులు అందజేయాలని సూచించారు. హౌసింగ్ ఏఈ వి హేమలత మాట్లాడుతూ హౌసింగ్ లబ్ధిదారులకు మెటీరియల్ అందిస్తున్నామని నూతన హౌసింగ్ శాంక్షన్ కూడా చేస్తున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ ఏఈ కే. సునీల్ కుమార్ మాట్లాడుతూ మండలంలో 18 సచివాలయాలకు గాను 8 పూర్తి చేశామని మిగతావి ప్రాసెస్ లో ఉన్నాయని తెలిపారు.ఆర్బికేలు18 కి గాను 14 పూర్తయ్యాయని,మూడు ప్రోగ్రెస్ లో ఉన్నాయని ఒకటి మొదలు కాలేదని అన్నారు. హెల్త్ సెంటర్స్ 15 గాను 12 పూర్తి చేశామని2 ప్రోగ్రెస్ లో ఉన్నాయని ఒకటి మొదలు కాలేదని తెలిపారు.

# ఆరోగ్యశాఖ మంత్రికి స్వాగతం పలికిన కోలా ఆనంద్



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగస్టు 14**

రాష్ట్ర విద్యా ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ చిత్తూరు జిల్లా పర్యటన నిమిత్తం బుధవారం నాడు తిరుపతి విమానాశ్రయంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు ఈగల బాలాజీ రాయల్, ప్రధాన కార్యదర్శి గూళూరు దామోదర్ రాయల్, గుణకాల వెంకటసుబ్బయ్య, వినోద్ మెండు బాల గురవ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చేవూరులో కామ్రేడ్ నరసింహం సంస్మరణ సభ

### *తన ప్రార్థివ దేహాన్ని ఒంగోలు మెడికల్ కాలేజీకి దానం చేసిన దాత.*

### *అధిక సంఖ్యలో సంస్మరణ సభకు ప్రజలు హాజరవ్వాలని పిలుపు.*

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 14**

సీపీఎం కందుకూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు, చేవూరు గ్రామ మాజీ సర్పంచ్ నూతలపాటి నరసింహం సంస్మరణ సభ స్వాతంత్ర దినోత్సవం రోజు 15వ తేదీ ఉదయం 10.30 నిమిషాలకు జరుగుతుందని సిపిఎం మండల కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, మూలం రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, మిరియం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. పోరాట యోధుడు కామ్రేడ్ నరసింహం 1938లో మధ్యతరగతి రైతు కుటుంభం లో జన్మించారన్నారు. 2024 ఆగస్టు 1తుది శ్వాస విడిచే వరకూ నిరంతర శ్రమ జీవిగా, ప్రజల మధ్య జీవించి, ప్రజల కోసం, ప్రజల కొరకు, పోరాడిన మహనీయుడు కామ్రేడ్ నరసింహం అని ఆయన సేవలను కొనియాడారు. బ్రతికి ఉన్నప్పుడు ఏ విధంగా అయితే ప్రజలకు సేవలు అందించారో, మరణం తర్వాత కూడా, తన ప్రార్థివ దేహాన్ని ఒంగోలు మెడికల్ కాలేజీకి దానం చేసి, ఎంతో మంది వైద్య విద్యార్థులకు ప్రయోగశాలగా ఉపయోగపడ్డారన్నారు. చేవూరు గ్రామ దళిత కౌలు రైతుల పోరాటం ఆయన జీవితంలో మరువ లేనిదని, దళితులకు భూమి లేని కారణంగా, రైతుల భూమిని కౌలు కు తీసుకొని కుటుంబ పోషణ జరుపు కుంటారు. పంట చేతికి రాక, కౌలు కట్ట లేక,



నరకయాతన అనుభవిస్తున్న దళితులను, వ్యవసాయ కార్మిక సంఘంలో చేర్చి, జిల్లా కమిటీ సహకారంతో, కౌలు రైతుల పోరాటం నిర్వ హించారన్నారు. తెట్టు బ్యాంకు రుణాలు ఇచ్చేందుకు అంగీకరించకపోతే , బ్యాంకు మూసి వేసి, లావాదేవీలు స్తంభించిన అనంతరం, మేనేజ్మెంట్ దిగివచ్చి కౌలు రైతులకు రుణాలు ఇచ్చిన ఇచ్చిన చరిత్ర చేవూరు నుండే ప్రారంభం అయినదన్నారు. ఇందులో కామ్రేడ్ నరసింహం కీలకపాత్ర వహించారు. ఆయన ఆశయ సాధన కోసం చేవూరు గ్రామంలో ఆగస్టు 15వ తేదీన సంస్కరణ సభ జరుగుతోందని, ఈ సంస్కరణ సభలో ప్రజలు ప్రజాతంత్రవాధులు పాల్గొని జయప్రదం చేయాలని మండల కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు కోరారు.

## దివ్యాంగులకు విద్యా సామగ్రి, పండ్లు, స్వీట్లు అందజేసిన

# కొత్తపేట ఉపాధ్యాయులు పీ.మనోహరం

### ముఖ్య అతిధులుగా హాజరైన ఎంఈవోలు

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 14:**

మండల కేంద్రమైన గుడ్లూరు మెయిన్ పాఠశాల ప్రాంగణంలో ఉన్న భవిత సెంటర్ లో గల దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు మరియు మెయిన్ పాఠశాల విద్యార్థులకు కొత్తపేట ఎంపీపీఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పీ.మనోహరం విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రి మరియు స్వీట్లు, పండ్లను తన సొంత ఖర్చులతో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా దాత ఉపాధ్యాయులు పీ.మనోహరం మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించిన శిక్ష సప్తహ్ లో సుబ్ దిన్ తిధి భోజనం లో భాగంగా గుడ్లూరు లోని భవిత కేంద్రంలో చదువు తున్న 20 మంది పిల్లలకు మరియు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు మొత్తం 40 మందికి స్వీట్లు, పండ్లు పంపిణీ చేయడమైనదన్నారు. భవిత సెంటర్ లో గల 20 మంది దివ్యాంగ విద్యార్థులకు పండ్లు, స్వీట్లతో పాటు పలకలు, రాత పుస్తకాలు, పెన్నులు, బలపాలు, పెన్సిల్లు, క్రేయాన్స్ తదితర విద్యా సామగ్రిని అందించడం జరిగినదన్నారు. అనంతరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సెల్ఫీ విత్ తిరంగా నిర్వహించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడ్లూరు మండల విద్యాధికారులు కె.శివ నాగేశ్వరరావు, ఎం.గోవర్ధన్ లు హాజరై విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేశారు. శిక్ష సప్తహ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వీట్లు పండ్లతో పాటు దివ్యాంగ విద్యార్థులకు విద్యాసామగ్రిని బహుకరించిన ఉపాధ్యాయులు మనోహరం ను ఎంఈఓ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో శరత్, వెంకటేశ్వర్లు, సురేష్ ఫిజియోథెరపిస్ట్ మరియు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## పదవరోజుకు చేరిన శ్రావణమాస పూజలు





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 14:**

శ్రావణమాసం సందర్భంగా పదవరోజు బుధవారం పారాయణ కార్యక్రమం గేదెల మల్లికార్జున-ధర్మపత్ని లక్ష్మీ భార్గవి దంపతుల గృహములో భక్తిశ్రద్ధలతో జరిగిందని శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలియుగంలో మానవులు అల్పప్రాణులన్నారు. యజ్ఞ యాగాలు, మొదలగు మోక్షమార్గానికి సాధనా లు కష్టము గనుక మోక్ష ద్వారా పురములు ఏడు ఉన్నాయన్న కాంచీపురం ఒకటి దక్షిణ భారతదేశంలో ఆ పురములోకి ప్రవేశించడమే చాలా గొప్ప విశేషమని మహనీయులు మహాత్ములు తెలియచేస్తున్నారన్నా రు. ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల కన్యాకుమారి,ఎండురి సూర్యప్రభ,మద్దుల నళిని,ఆత్మూరి లక్ష్మీ సునీత, కాళంగి హేమలత, మాటూరు స్వరూపారాణి తూనుగుంట్ల సుజాత,శ్రీవాణి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పారిశుద్ధ్యం సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

### ఎంపీడీఓ పార్వతి



**బేస్తవారిపేట, ఆగస్టు 14**

బెస్తవారిపేట మండల ప్రజా పరిషత్ సమావేశపు భవనములో బుధవారం మూడవరోజు సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో టీ పార్వతి మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం సక్రమంగా ఉండేలా చూడాలని సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీలోని, ప్రతి గ్రామంలో పారిశుధ్యం పరిశుభ్రత పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. వీధి దీపాలు పారిశుధ్యం వ్యర్థ పదార్థాల నిర్వహణ గురించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు. ఈవో ఆర్ డి రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు మరియు డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జగన్రెడ్డి విధ్వంసం పాలన నుంచి

# రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు అడుగులేయిస్తున్న చంద్రన్న

### పేదల కడుపు నింపేలా రాష్ట్ర వ్యాప్తంగా అన్నక్యాంటిన్లు ప్రారంభం.

### శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.

**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి, ఆగష్టు 14**



ఏపీ రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులేస్తోందని, కూటమి ప్రభుత్వం అభివృద్ధికే అధిక ప్రాధాన్యతనిస్తుందని శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం నాడు పాత్రికేయులతో మాట్లాడుతూ నాడు అడ్డగోలగ విభజించి చేసిన విభజన గాయాల నుంచి రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు గట్టెక్కించే ప్రయత్నం చేస్తే.. ఒక్క ఛాన్స్ అంటు గద్దనెక్కిని జగన్ ప్రభుత్వం తన పాలనలో రాష్ట్రాన్ని అదపాతాళానికి తొక్కిందని మండిపడ్డారు. విభజన కంటే జగన్రెడ్డి ఐదేళ్ల పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందన్నారు. కాబట్టే మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు కుడా వారు అడిగినట్లు ఒక్క అవకాశం ఇచ్చి ఇంటికి పంపేలా ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా 1995 నాటి మోడల్ను అమలు చేస్తానని ఇప్పటికే చంద్రబాబు పలుమార్లు ప్రకటించారని, ఈ నేపథ్యంలో పరిపాలనలో గుణాత్మకమైన మార్పు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మంత్రల సమావేశం కుడా పేపర్ లెస్ విధానంలో నిర్వహించేలా చర్యలు చెప్ప ట్టడం చంద్రబాబునాయుడు కే దక్కుతుందని అన్నారు. చంద్రబాబు అంటే కేవలం అభివృద్ధికే ప్రాధాన్యం ఇస్తారన్న విమర్శలకు దీటుగా బదులివ్వడానికి, పేదలే లక్ష్యంగా సంక్షేమం అందించేలా ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయిదు రుపాయిలకే పేదవాడి కడుపు నింపేలా రాష్ట్ర వ్యాప్తంగా అన్నాక్యాంటిన్లు ప్రారంభించడం జరుగుతోందని తెలిపారు. అలాగే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కుడా అమలు చేసేలా చంద్రన్న ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. అలాగే లోకేష్ అన్న సహకారంతో శ్రీ కాళహస్తి నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్బుగా తీర్చిదిద్ది యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించి నియోజకవర్గ యువత రుణం తీర్చుకుంటానని తెలిపారు.

## మూడవ రోజు రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం



**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 14**

మండలంలోని గ్రామ పంచాయితీల అభివృద్ధికి తీసుకోవలసిన అభివృద్ధి ప్రణాళికలపై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులకు,సర్పంచ్ లకు మూడవ రోజు రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీలకు అభివృద్ధికి తీసుకోవాల్సిన వాటిపై ట్రైనర్లు అవగాహన కల్పించారు. గ్రామాలలో త్రాగు నీరు,పారిశుధ్య పనులు,సీజనల వ్యాధులు పలు రకాల అంశాలపై చర్చించారు. గ్రామాల అభివృద్ధికి పంచాయితీ కార్యదర్శులు,సర్పంచ్ లు కీలక పాత్ర పోషించాలని ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిడిఓ అబ్దుల్ రహీం,ఇన్చార్జి ఈవోపిఆర్డి శ్రీనివాసరావు,పంచాయితీ కార్యదర్శులు,సర్పంచ్ లు పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామ సదస్సులు వాయిదా

### సెప్టెంబర్ నెలలో నిర్వహించవలసిందిగా ప్రభుత్వ ఆదేశాలు.

### రెవెన్యూ సదస్సులో సంబంధించి కొత్త తేదీలు త్వరలో వెల్లడి

### కొమరోలు తాసిల్దార్ మల్లికార్జున నాయుడు వెల్లడి

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 14**

కొమరోలు మండలంలో ఈనెల 16వ తేదీ నుంచి నిర్వహించ తలపెట్టిన రెవెన్యూ సదస్సులను వాయిదా వేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిందని కొమరోలు తాసిల్దార్ మల్లికార్జున నాయుడు తెలిపారు. కొమరోలు మండలంలోని 35 రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 16వ తేదీ నుంచి వచ్చే నెల 28వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు మంగళవారం షెడ్యూలు విడుదల చేశామని ఆయన తెలిపారు. అయితే రెవెన్యూ శాఖలో బదిలీల కార్యక్రమం ప్రారంభమైనందువల్ల బదిలీలు పూర్తి అయిన తర్వాత కొత్త అధికారులు ,సిబ్బందితో తాజాగా గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు .అందువల్ల కొమరోలు మండలంలో ఈ నెల 16వ తేదీ నుంచి నిర్వహించ తలపెట్టిన రెవెన్యూ సదస్సులను వాయిదా వేశామని, కావున వచ్చే నెలలో నిర్వహించేందుకు తలపెట్టిన రెవెన్యూ సదస్సులకు సంబంధించిన వివరాలు త్వరలో వెల్లడిస్తామని తాసిల్దార్ మల్లికార్జున నాయుడు తెలిపారు.



## ది స్కూల్ నందు విద్యార్థులచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి,ఆగష్టు 14**

శ్రీ కాళహస్తిలోని మద్రాసు రోడ్డు నందు ఉన్న రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద ఉన్న షణ్ముఖ సుబ్రమణ్య స్వామి దేవస్థానం వారి కార్తికేయ పీఠం ట్రస్ట్ వ్యవస్థాపకులు పూని మహేశ్ శర్మ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలోని దా స్కూల్ నందు విద్యార్థులచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి చాగణం శైలజ, తిరుపతిజిల్లా ప్రధానకార్యదర్శి ప్రజ్ఞశ్రీ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత హనుమాన్ చాలీసా పారాయణం కావించారు. అనంతరం దేశభక్తి గేయాన్ని విద్యార్థుల చేత పారాయణం చేయించారు, దేశ ప్రధాని నరేంద్ర మోది ప్రతి ఒక్కరిని జాతీయ జెండా ఎగురవేసే విధంగా హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని తీసుకుని వచ్చారని, ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు కూడా హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా వారి వారి ఇళ్లపై ,వాహనాలపై జాతీయ జెండాను ఎగరవేయాలని.. జాతీయ జెండాలను విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందజేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ. విద్యార్థుల్లో దైవభక్తి పెంపొందించేటందుకు కార్తికేయపీఠం ట్రస్ట్ వారు ఈ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహిస్తున్నారని, విద్యార్థుల చేత హనుమాన్ చాలీసా మరియు పారాయణం చేయిస్తే వారిలో దైవభక్తి పెరిగి భవిష్యత్తులో వారు మంచి మార్గంలో పయనించడానికి దోహదపడుతుందని తెలియజేశారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అటు అయోధ్యలో రామాలయం నిర్మించి దైవభక్తిని చాటుకున్నారని, ఇటు ప్రతి భారతీయుడు తమ జాతీయ జెండాను ఎగరవేసే విధంగాహర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని తెచ్చారని, కాబట్టి ప్రతి ఒక్కరు దేశభక్తితో పాటు దైవభక్తి ఉండేలా హర్ ఘర్ తిరంగ కార్యక్రమానికి ముందుకు తీసుకుని వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు.. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. హనుమాన్ చాలీసా పఠిస్తే ఎటువంటి మానసికంగా ఒత్తిళ్లు ఉన్న దూరమవుతాయని, విద్యార్థులకు పరీక్ష సమయంలో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తే వారి ఉండే మానసిక ఒత్తిళ్లు తొలగిపోయి, కొత్త ఉత్తేజంతో ముందుకు పోతారన్నారు, హనుమంతుడు ఏ విధంగా తన వానరసైన్యంతో ఆనాడు శ్రీరామునికి విజయం చేకూర్చారో ,అదే విధంగా సుభాష్ చంద్రబోస్ దేశ రక్షణకై ఆజాద్ హింద్ ఫౌజ్ పేరిట ఓ సైన్యం ఏర్పాటు చేసి, స్వతంత్ర సమర పోరాటంలో అమరవీరులైన నేటికీ ఆయన ఏర్పాటు చేసిన సైనికులే దేశాన్ని రక్షిస్తుందని అన్నారు , కాబట్టి ప్రతి ఒక్కరు దైవభక్తితో పాటు, దేశరక్షణకై తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్తికేయ పీఠం ట్రస్ట్ వ్యవస్థాపకులు మహేష్ శర్మ, నిరంజన్, మోహన్ సాయి, ట్రస్ట్ సభ్యులు, దా స్కూల్ విద్యార్థినీలు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొదిలి మండల తహసిల్దార్‌ను కలసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 14**

పొదిలి మండల తహసిల్ దార్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎం.వి.కృష్ణారెడ్డిని బుధవారం నాడు పొదిలి ఆర్యవైశ్య సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణారెడ్డిని శాలువతో సత్కరించి, పూలదండ వేసి తమ శు భాకాంక్షలు తెలియజేశారు తహసిల్దార్ కృష్ణారెడ్డిని కలిసిన వారిలో ఆర్యవైశ్య సంఘం నాయకురాలు మరియు టిడిపి మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధికార ప్రతినిధి ఒగ్గు వెంకట్రామయ్య, భూమా శ్రీను, మేడ చిన సుబ్బారావు, భూమా రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

### వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్.ఐ మాధవరావు

**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 14**

మండల కేంద్రమైన కొనకనమిట్ల గ్రామంలో ఎస్.ఐ మాధవరావు బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణ సమయంలో సరైన పత్రాలు లేకుండా,నిబంధనలు పాటించని పలు వాహనాలకు జరిమాన విధించారు. అనంతరం ఎస్.ఐ మాట్లాడుతూ...వాహనదారులు ప్రయాణ సమయంలో వాహనానికి సంబంధించిన సరైన ధ్రువ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని మరి ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుందని, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని సూచించారు.




# నూతన మండల విద్యాశాఖ అధికారిగా కే.శివ నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ

### మండల యూటీఎఫ్ అభినందనలు.

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 14**

గుడ్లూరు మండల ఎంఈఓ-1 గా కే.శివ నాగేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను గుడ్లూరు మండల శాఖ యూటీఎఫ్ నాయకులు, సభ్యులు కలిసి అభినందనలు తెలియజేశారు. వివరాల్లోకి వెలితే ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఉలవపాడు నందు గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పనిచేయుచున్న కె.శివ నాగేశ్వరరావును, గుడ్లూరు మండల ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి -1 గా నియమించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు .ఈ సందర్భంగా నూతన ఎంఇఓ-1 ను ఎంఇఓ-2 ఎం.గోవర్ధన్ మరియు విద్యాశాఖ సిబ్బంది సాదర స్వాగతం పలికారు. ఎంఈఓ-1 గా బాధ్యతలు చేపట్టిన కే శివ నాగేశ్వరరావును యుటిఎఫ్ గుడ్లూరు మండల శాఖ, కలిసి శాలువాతో సత్కరించి, శుభాభినందనలు తెలియజేయడం జరిగిందని స్థానిక యూ.టి.ఎఫ్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎంఇఓ-1 కు టిడిపి మండల అధ్యక్షుడు జినిగర్ల నాగరాజు, మాజీ అధ్యక్షులు మాల్యాద్రి, మరియు పలువురు టిడిపి నాయకులు కలిసి వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు యూటీఎఫ్ సంఘ ఉపాధ్యాయులు, నాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# విడదల రజినీ కుటుంబం చెరవీడిన బైపాస్ పనులకు శ్రీకారం

## తారురోడ్డు నిర్మాణానికి ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన

## చిలకలూరిపేట గొర్రెల మండీ నుంచి పసుమర్రు వరకు బీటీ రహదారి: లావు, ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 14 :**


అధికారం అడ్డం పెట్టుకుని బైపాస్ రోడ్డునే కబ్జా చేసిన వ్యక్తిగా మాజీ మంత్రి విడదల రజినీ.. ఆమె కుటుంబంపై పోరాడి దానిని తిరిగి సాధించుకున్న వారిగా పసుమర్రు గ్రామస్థులు ఎప్పటికీ ప్రత్యేకంగా నిలిచిపోతారన్నారు తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఈ మేరకు చిలకలూరిపేట జాతీయరహదారిలోని గొర్రెల మండీ వద్ద నుంచి పసుమర్రు వరకు తారురోడ్డు నిర్మాణ పనులకు బుధవారం వారిద్దరూ శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయలు కొట్టి రహదారి నిర్మాణ పనుల శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మొదట మాట్లాడిన ప్రత్తిపాటి పుల్లారావు జాతీయరహదారి నుంచి పసుమర్రు వెళ్లేందుకు ఇదొక బైపాస్ అని, దీన్ని మొన్నటివరకు విడదల రజిని కుటుంబం గోడ కట్టి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే పసుమర్రు గ్రామస్థులు పోరాడి గోడ తొలగించి 3.2 కి.మీ. రోడ్డును వారి కబంధ హస్తాల నుంచి బయటకు తీసుకురావడం జరిగిందన్నారు. 110 అడుగుల పెద్ద రహదారిని కూడా కబ్జా చేసి గోడ కట్టేయడం విడదల రజిని దుర్మార్గానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై పోరాటంలో తెలుగుదేశం పార్టీనేతలు దశరథరామయ్య, సుబ్బారావు, ఇతర కమిటీ సభ్యులు కీలకపాత్ర పోషించారని అభినందించారు. ఇప్పుడు యువ ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు చేతుల మీదుగా దీనికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన సారథ్యంలోనే నాబార్డు కింద రూ.5.50 కోట్లు మంజూరు చేశారని, చిలకలూరిపేటలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఈ



రహదారి బాగా దోహదపడుతుందన్నారు. దీనికి లింక్ రోడ్లు కూడా ఉన్నాయన్నారు. సూరాలపల్లి, అనంతారం వెళ్లేందుకు 60 అడుగుల రహదారి ఉందన్నారు. వీలైనంత త్వరగా 18 అడుగుల బీటీ రహదారి వేస్తామన్నారు. దీన్ని 110 అడుగుల మేర అత్యంత విశాలంగా, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు చేపడతామని, రహదారి విస్తరణలో ఎవరిదైనా భూములు పోయినా సహకరించాలని కోరారు. ఎప్పుడైతే రహదారి పెద్దగా ఉంటుందో అక్కడ ఉన్న భూముల విలువ కూడా పెరుగుతుందన్నారు. ఇంకా ఈ ప్రాంతంలో ఏదైనా అభివృద్ధికి అవకాశం ఉన్నటువంటి వాటిని తీసుకొచ్చేందుకు మేం ప్రయత్నం చేస్తామన్నారు. అనంతరం మాట్లాడిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సౌకర్యాల పరంగా చిలకలూరిపేట ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే కాక రాష్ట్రంలోనే కీలకస్థానం సంపాదించుకుందన్నారు. చెన్నై నుంచి ఈ జాతీయరహదారిని పరిశీలిస్తే చిలకలూరిపేటలోనే అత్యంత రద్దీ ఉందన్నారు. ఆ రద్దీని తగ్గించేందుకు బైపాస్‌ను మంజూరు చేసి నిర్మాణం కూడా పూర్తి చేస్తున్నారని, త్వరలోనే దాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. వీటికి తోడు మరో జాతీయ రహదారి కూడా రావడం జరిగిందని, ఏదైతే వాడరేవు నుంచి నరసరావుపేట మీదుగా నకరికల్లు జాతీయరహదారి కూడా మంజూరైందని , ఇప్పటివరకు వాడరేవు-చిలకలూరిపేట మధ్య పనులు జరిగాయని, ఇప్పటి నుంచి చిలకలూరి పేట-నకరికల్లు వరకు పనుల నిర్మాణానికి త్వరలోనే టెండర్లు పిలుస్తారన్నారు. చిలకలూరిపేట లాంటి చోట 110 అడుగల మేర ఉన్న రహదారిని కూడా ఆక్రమించి ఒక కుటుంబం వారి సొంత ఆస్తిలా జాతీయరహదారికి, బీటీ రహదారికి మధ్య ఒక గోడ కట్టి ఇది తమ సొంత ఆస్తి అని చెప్పడం, దాన్ని కొందరు అధికారులు సమర్థించడం, కొంతమంది మీడియా ప్రతినిధులే ప్రశ్నించడం, మరికొంతమంది నిశ్శబ్దంగా ఉండటం అంతా చిత్రంగా చూశామన్నారు. చివరికి పసుమర్రు గ్రామస్థులు తిరగబడితే తప్పించి ఇది సాధించు కోలేని పరిస్థితిలో సమాజం ఉందంటే ప్రతిఒక్కరూ ఆలోచించుకోవాల్సి ఉందన్నారు. అనంతరం పట్టణంలో పునఃప్రారంభానికి సిద్ధమైన అన్న క్యాంటీన్ భవనాలను ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# అన్న క్యాంటిన్‌కు విరాళం అందజేసిన డా.లావు సతీష్







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 14 :**

చిలకలూరిపేటపట్టణంలోని, ఎన్ ఆర్ టి సెంటర్, మోడరన్ షాపింగ్ కాంప్లెక్స్ సెల్లార్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఏ 1 ఎమర్జెన్సీ, ఆర్థో ట్రామా సెంటర్, డయాబెటిక్ ఫుట్ కేర్ సెంటర్ ను ప్రారంభించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, అనంతరం డాక్టర్ లావు సతీష్ చిలకలూరిపేట పట్టణంలో నూతనంగా ప్రారంభిస్తున్న అన్న క్యాంటీన్ లకు 50,000/- రూపాయలను ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా డొనేట్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తదితర పురప్రముఖులు పాల్గొన్నారు.

# ఈ-జోన్ అధినేత చంద్రమౌళి సామాజిక సేవాదృక్పథం ప్రశం సనీయం

**హెచ్.ఎం. బాచిన నాగ మల్లేశ్వరరావు**

**చీరాల, ఆగస్టు14,పెన్ పవర్**

ఈ - జోన్ వారి సామాజిక సేవ లు ప్రశంసనీయమని, ఈ-జోన్ అధినేత చంద్రమౌళి సామాజిక సేవాదృక్పథం అభినందనీయ మని,ఎం.ఎస్.ఎయిడెడ్ ప్రాథ మిక పాఠశాల హెచ్.ఎం.బాచి న నాగమల్లేశ్వరరావుఅన్నారు. చీరాల మండలం, రామకృష్ణా పురం పంచాయతీ పరిధిలోని, ఎం.ఎస్.ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులకు, చీరాల ఈ - జోన్ ఎలక్ట్రానిక్స్ వారి ఆర్థిక సహకారంతో, టీ షర్టుల పంపిణీ జరిగింది. 15 వేల రూపాయల ఆర్థిక సహ కారం అందించిన ఈ - జోన్ అధినేత చంద్రమౌళికి, పాఠ శాల హెచ్.ఎం. బాచిన నాగ మల్లేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేసారు. కార్యక్రమంలో దాత ఈ - జోన్ అధినేత చంద్ర మౌళి మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో పాఠశాలకు మరింత సహకారం అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో పూ ర్వ విద్యార్థి వీరబాబు, ఉపా ధ్యాయులు సిహెచ్.శ్రీనివాస రావు, కె.శ్రీనివాసరావు తదిత రులు పాల్గొన్నారు.



## పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటిన్ల

# పునః ప్రారంభంపై హర్షం

## రూ.5కే తీరనున్న పేదల ఆకలి -కూల్చడం, కక్ష కట్టి వేధించడమే వైసీపీ పాలన

### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

72

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 14**

ఎన్నికల హామీలో భాగంగా పేదల ఆకలి తీర్చటానికి అన్న క్యాంటిన్లు ప్రారంభించటం అభినందనీయమని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ 2019 జూన్ నెల ముందువరకు మూడు పూటల పేదల కడుపు నింపి భోజనాలయాలుగా పేరుగాంచిన ఈ అన్న క్యాంటిన్‌లను తిరిగి తెరవడటం వల్ల వలస కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఇతరులకు అల్పాహారం తక్కువ ఖర్చుకి భోజనం అందించి ఇవి కడుపు నింపనున్నాయని వెల్లడించారు. తొలివిడతలో ప్రారంభించనున్న 100 అన్న క్యాంటీన్లలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో చిలకలూరిపేటకు స్థానం లభించదన్నారు. పట్టణంలోనూ మూడు చోట్ల నిత్యం ఒక్కోపూట పేదలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం కేవలం రూ.5కే రుచికరంగా వడ్డించనున్నారని వెల్లడించారు.

**కూల్చడం, కక్ష కట్టి వేధించడమే వైసీపీ పాలన**

వైసీపీ ప్రభుత్వం కూల్చడం, కక్ష కట్టి వేధించడమే లక్ష్యంగా ఐదేళ్లు పాలించిందని బాలాజి మండి పడ్డారు. అందులో భాగంగా టీడీపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం అప్పట్లో అధికారంలోకి వస్తూనే మూసేసిందని గుర్తు చేశారు. ఆ తర్వాత వాటిని పట్టించుకోకుండా శిథిలావస్థకి చేర్చిందని, అన్న క్యాంటిన్‌లు ఏ పాపం చేశాయని అటు ప్రతిపక్షాలు ఇటు ప్రజలు ప్రశ్నించినా వైసీపీ నేతల కర్కశ మనసులు కరగలేదన్నారు. . తెలుగుదేశం పార్టీ తరుపున దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి వాటిని నిర్వహించేందుకు చేసిన ప్రయత్నాలను కూడా అడ్డుకొనేందుకు అధికారాన్ని ఉపయోగించారని గుర్తు చేశారు. కనీసం పేరు మార్చుకుని అయినా కంటిన్యూ చేయాలని వచ్చిన సూచనల్ని పట్టించుకోలేదని,. అంటే ప్రజల్ని.. అన్నార్తుల్ని వైసీపీ



నేతలు ఎంతగా మోసం చేశారో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇది కూడా వైసీపీ ఓటమిలో కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు.

**పేదల ఆకలి తీరనుంది.**

పేద వాడికి పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటుచేసిందని తెలిపారు. పట్టణాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే పల్లెవాసులు ఆకలితో అలమటించిపోకుండా నామమాత్రపు ధరకే భోజనం చేయడానికి అన్న క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. . పల్లెవాసులు ఎక్కువగా వచ్చే ఆసుపత్రులు, మార్కెట్ కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో వీటిని ఏర్పాటు చేశారని వెల్లడించారు. అన్న క్యాంటిన్లలతో నిత్యం వేలమంది పేదల ఆకలి తీరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. గతంలో 5 రూపాయలకే కడుపు నిండా భోజనం చేసిన పేద ప్రజలకు, మళ్లీ అవే రోజులు తిరిగి రాబోతున్నాయని పేర్కొన్నారు.

# అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎం.వి.ఆర్.కళాశాల విద్యార్థులు



**పలమనేరు ఆగస్టు 14,(పెన్ పవర్):**

గంగవరం మండల కేంద్రంలోని ఎమ్.వి.ఆర్.డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం విడుదలైన మొదటి సెమిస్టర్ నందు అత్యుత్తమ ఫలితాలు సాధించారు.బీసీఏ గ్రూపు నందు యస్వంత్ కుమార్ 9.75,లయ 9.55,హిమబిందు 9.50,బీకాం (సిఏ)గ్రూపు నందు పూజిత 9.60,నజీరా 9.50,సుల్తాన 9.40,బీబీఏ గ్రూపు నందు మౌనిక 9.0,హారతి 9.0,బిఎస్సి గ్రూపు నందు మేనక 8.50 జిపిఏ పాయింట్లు సాధించారు.అదేవిధంగా కళాశాలలో 95శాతం విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో విజయం సాధించారు.ఫలితాలు సాధించిన విద్యార్థుల ను ,అధ్యాపక బృందాన్ని కరెస్పాండెంట్ ఎం.వి.ఆర్.రెడ్డి,ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ ప్రత్యేకంగా అభినందించారు.

# ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని కలసిన గంగవరం,వి.కోట సి.ఐ.లు

**పలమనేరు ఆగస్టు 14, (పెన్ పవర్)**

నియోజకవర్గ శాసనసభ సభ్యులు అమర్నాథరెడ్డిని గంగవరం అర్బన్ సీ.ఐ బి.ప్రసాద్ మరియు వి.కోట సి.ఐ.సోమశేఖర్ రెడ్డిలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పోలీసుశాఖ చేపట్టిన బదిలీల్లో భాగంగా అన్నమయ్య జిల్లా నుంచి గంగవరంనకు సీఐగా ప్రసాద్, అదేవిధంగా కర్నూలు జిల్లా నుంచి వీ.కోటకు సోమశేఖర్ రెడ్డిలు సిఐలుగా విచ్చేశారు. దీంతో మొదటిసారిగా ఎమ్మెల్యే కార్యాలయంలో అమరనాథ రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో రెండు పోలీసుస్టేషన్ల పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యావత్ జాతికి గర్వకారణమైన చిహ్నాం... జాతీయ పతాకం: ప్రత్తిపాటి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 14 :**

యావత్ జాతికి గర్వకారణమైన చిహ్నాం... మన జాతీయపతాకం అని, ఆ మూడు రంగుల జెండాను ఇంటింటా ఎగురవేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన పిలుపుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంతో ఊరువాడా కూడా దేశభక్తి భావనను ఎలుగెత్తి చాటే అవకాశం అందరికీ వచ్చిందని హర్షం వ్యక్తం చేశారాయన. బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేటలో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆర్వీఎస్ పాఠశాల వద్ద నుంచి చౌత్రా సెంటర్, రిజిస్ట్రార్ కార్యాలయం, నరసరావుపేట సెంటర్ మీదుగా తిరిగి ఆర్వీఎస్ పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ




సందర్భంగా స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. 200 అడుగుల జాతీయ పతాకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ సమైక్యత చాటాలన్నారు. దేశ సార్వభౌమత్వం, గౌరవానికి ప్రతీక అయిన జాతీయ జెడాను ఇంటింటిపై ఆవిష్కరించడం ద్వారా అదే స్ఫూర్తిని అందరిలో నింపుకున్నట్లు అవుతుందన్నారు. పుట్టిననేల పట్ల, ఒకజాతిగా దేశం అభివృద్ధి పట్ల ప్రజల అంకితభావానికి ఇది ప్రతీకగా నిలుస్తుందన్నారు ప్రత్తిపాటి. అందుకే ఈ కార్యక్రమాన్ని ఏదో ప్రభుత్వానికే పరిమితం అయినదిగా కాకుండా పౌరులంతా బాధ్యతగా తీసుకోవాలని, ప్రతి ఇల్లు, ప్రతిగ్రామం తిరంగ రెపరెపలతో కొత్తకాంతులీనేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

# స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించిన మున్సిపల్ కమీషనర్





**పలమనేరు ఆగస్టు14, (పెన్ పవర్)**

భారత దేశప్రభుత్వము తలపెట్టిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో "ఆజ్ కా అమ్రిత్ మహోత్సవ్ - హర్ ఘర్ తిరంగ" లో భాగంగా జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి స్థానిక స్వాతంత్ర్య సమరయోధులు పట్టణంలోని అయ్యాకన్నవీధి నందు నివాసము ఉంటున్న టిసి.రాజన్ మరియు రామమూర్తివీధిలో నివాసముంటున్న కె.ఆర్.జయలక్ష్మి ని సన్మానించా మన్నారు. అనంతరం పట్టణములోని బస్సు స్టాండ్ సమీపములో ఉన్న "అన్నా క్యాంటీన్" ను పరిశీలించి, 16వతేదీన ప్రారంభించుటకు ఏర్పాట్లు చేయుటలో సిబ్బందికి తగిన ఆదేశాలు జారీచేశారు. ఇందులో ఉదయము 300 మందికి



టిఫిన్, మధ్యాహ్నం 450 మందికి భోజనం మరియు రాత్రికి 250 మందికి రూ.5లకే భోజన సదుపాయము కల్పించ నున్నామన్నారు. తదనంతరం పలమనేరు పట్టణము త్రాగునీటి శాశ్వత పరిష్కారము కొరకు శాసన సభ్యులు అమరనాథరెడ్డి ఆదేశాల మేరకు గంగన శిరస్సు చెక్ డ్యాం నిర్మాణము కొరకు ప్రతిపాదనలు తయారు చేయుటకు అసిస్టెంట్ ఇంజనీర్,పురపాలక సంఘము అసిస్టెంట్ ఇంజనీర్, ఇరిగేషన్ వారితో కలిసి పరిశీలన చేసామని మున్సిపల్ కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మేనేజర్ ఎస్.ఎమ్.ఖాదర్ మొహిద్దీన్,మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్.రూపేష్,ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ అసిస్టెంట్ ఇంజనీర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అరకు ఏరియా ఆసుపత్రిలో మందుల కొరత

**రోజురోజుకు పెరుగుతున్న మలేరియా, టైఫాయిడ్, రోగులు, సిపిఎం పార్టీ**



**అరకులో పెన్ పవర్ 14**

అరకులోయ నియోజకవర్గం మండలంలోని అరకులోయ ఏరియా ఆసుపత్రిలో రోగుల బెదడ, రోజు రోజుకు పెరుగుతున్న టైఫాయిడ్,మలేరియా కేసులు, గిరిజన గ్రామంలో మలేరియా రాకుండా దోమల, నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వీధి వీధిన దోమల నివారణకు మందులు పిచికారి చేయాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు బుదవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు, ఆయన అరకులోయ ఏరియా ఆసుపత్రిలో బుదవారం సందర్శించి చిన్నపిల్లలు వార్డులో టైఫాయిడ్ తో బాధపడుతున్న పాంగి అక్షంత్ (3) పరామర్శించారు, ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు వైద్యం నిమిత్తం డాక్టర్లను పూర్తిస్థాయి నియమించాలని, మందులను అందుబాటులోకి ఉంచాలని అన్ని రకాల వ్యాధులకు మెరుగైన వైద్యం అందించి, సకాలంలో మందులు పంపిణీ చేయాలన్నారు, ఆసుపత్రిలో సమస్యల పై ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎంపీడీఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాతో ర్యాలి**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 14**

ముంచంగిపుట్టు ఎంపీడీఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించి, పుర వీధుల్లో జాతీయ జెండా చేత పట్టుకుని హర్ ఘర్ తిరంగా యొక్క ప్రాముఖ్యతను చాటిచెబుతూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కిరణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మండలంలో ప్రతి ఒక్కరు వారి ఇంటి ముంగిట భారత జాతీయ పతాకాన్ని ఎగురవేయాలి అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రతి భారతీయ పౌరుడు వారి ఇంటి పైన జాతీయ జెండాను ఎగురవేసి భారతదేశ ఐక్యతను చాటి చెప్పాలన్నారు. హర్ ఘర్ తిరంగా ప్రతి పౌరునిలో దేశభక్తి యొక్క లోతైన భావాన్ని రగిలిస్తుందని, జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతపై మరింత అవగాహనలు పెంపొందించడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఓట్లు తప్ప... వారి అభివృద్ధి పట్టని జగన్‌రెడ్డి

**మరోసారి రుజువు చేసిన సాంఘిక సంక్షేమ శాఖ నివేదిక.**

**జగన్ రెడ్డి అయిదేళ్ళ పాలనలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం నిర్వహణ పై హైపవర్ కమిటీ సమావేశాలు నిర్వహించిన పాపనలేదు -టీడీపీ నాయకులు కయ్యూరి దిలీప్**

**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగస్టు 14**

రాష్ట్ర చరిత్రలో ఎన్నిడూ లేని విధంగా వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితులు, గిరిజనులపై ఆ పార్టీ గూండాలు పేట్రేగిపోయి దాడులు చేశారని, 2022 సంవత్సరానికి సంబంధించి దళిత, గిరిజనులపై జరిగిన అఘాయిత్యాలపై సాంఘిక సంక్షేమ శాఖ ఇటీవల కేంద్రానికి ఇచ్చిన నివేదిక జగన్ను దళిత ద్రోహిగా మరోసారి రుజువు చేసిందని టీడీపీ నాయకులు కయ్యూర దిలీప్ ధ్వజమెత్తారు. ఈ మేరకు బుధవారం నాడు పాత్రికేయులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి తన అయిదేళ్ళ పాలనలో వారానికి నలుగురు దళిత, గిరిజన మహిళలపై అత్యాచారాలు జరిగాయని, నెలకు ఐదుగురు ఎస్సీ, ఎస్టీలు హత్యకు గురయ్యారని, సగటున రోజుకు 8 దాడులు ఈ వర్గాలపై జరగడం జగన్ రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనమని దిలీప్ ఆవేదన వ్యక్తం చేశారు. 2022 లో 59 మంది ఎస్సీ, ఎస్టీలు హత్యకు గురయ్యారు. 198 మంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కాక ముందే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని గొంతు చించుకున్న జగన్ రెడ్డి తన హయాంలో జరిగిన అరాచకాలపై ఏం సమాధానం చెబుతారని సూటిగా ప్రశ్నించారు. ఎట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసుల్లో రెండు నెలల్లోపే ఛార్జ్‌షీట్ దాఖలు చేయాల్సి ఉన్నా జగన్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏటా జనవరి, జులై నెలల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరుపై హైపవర్ కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాల్సి ఉన్నా జగన్ రెడ్డి ఐదేళ్లలో కేవలం ఒక్కసారి మాత్రమే నిర్వహించారని తప్పుపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల కాలంలోనే అట్రాసిటీ చట్టం అమలు తీరుపై సమీక్ష చేయాలని కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు చెప్పడం దళితుల పట్ల ఎవరికి చిత్తశుద్ధి ఉందో తెలియజేస్తోందన్నారు. జగన్ రెడ్డి నిజస్వరూపం తెలుసుకునే దళిత, గిరిజనులు ఇటీవలి ఎన్నికల్లో ఆయనకు తగిన శాస్తి చేశారన్నారు. అయినా జగన్ రెడ్డికి తన స్థితి తెలుసుకోకుండా.. అంబేద్కర్ విగ్రహాలపై నీచ రాజకీయాలు చేస్తూ.. దళితులను నమ్మించే కుయుక్తులు మొదలెట్టారని విమర్శించారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి వాస్తవాలు గ్రహించి తన తప్పులు సరిదిద్దుకోవాలని, లేకుంటే జగన్ రెడ్డికి ప్రజలు శాశ్వతంగా



రాజకీయాల నుంచి ఉద్వాసన పలుకుతారని కయ్యూరి దిలీప్ స్పష్టం చేశారు.

# రింతాడలో ఘనంగా అభయాంజనేయ గౌరీ పరమేశ్వరుల ప్రతిష్ట





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 14**



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ పంచాయితీ రింతాడ గ్రామంలో ఘనంగా అభయాంజనేయం, గౌరీ పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమన్ని భీమిలి సద్గురు సాయినాథ సేవ ఆశ్రమకర్త యోగరాజ్(సాయిరాం స్వామీజీ) చేతుల మీదుగా రింతాడ గ్రామ పెద్దలు ప్రజల ఆధ్వర్యంలో విగ్రహాల ప్రతిష్టను ఏర్పాటుచేసారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అశేష భక్తజనంతో ప్రతిష్ట కార్యక్రమం పాల్గొని భజన కార్యక్రమాలు జైశ్రీరామ్ అంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమానికి సమరతసేవ ఫౌండేషన్ ధర్మకర్తలు, విశ్వ హిందూ పరిషత్ సభ్యులు, సత్యసాయి సేవదల్ భక్తులు మరియు వనవాసి కళ్యనసభ్యుల సమక్షంలో శ్రీ అభయాంజనేయ స్వామి మరియు పాండవ గిరి పై గౌరీ పరమేశ్వరుల విగ్రహాలను ఘనంగా భక్తులతో ప్రతిష్టించి భక్తులకు అన్నసంరాధన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామస్తులు నిర్వహణ కమిటీ ఏర్పాట్లు చేసింది.

## నూతన తాసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 14**

మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గిద్దలూరు మండల తహసిల్దార్ ను ఆంజనేయ రెడ్డిని స్థానిక మండల తహాశిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షులు పల్నాటి మహబూబ్ పీరా, అధ్యక్షులు షేక్ అబ్బాస్ హుస్సేన్ ఉపాధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ , ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాకు ఖాన్, న్యాయ సలహాదారులు షేక్ ఉస్మాన్ షరీఫ్, సహాయ కార్యదర్శి షేక్ మదర్ భాష మౌలానా అబ్దుల్ హాక్ రషాది, షాషావలి , మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణి



**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 14**

వెంకయ్య ఆశ్రమంలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పేద విద్యార్థులకు గడ్డం.మస్తాన్ వలిపుస్తకాల పంపిణీ చేశారు.

మస్తాన్ వలి మాట్లాడుతూ ఎందరో మహాత్ముల త్యాగాల వల్ల భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని అనేక పేదలకు సహాయం చేయాలన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు బాబు ప్రసాద్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించినందుకు ఆశ్రయం నిర్వాహకుడు రాజేష్ కు ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా పుస్తకాలు పంపిణీ చేసిన మస్తాన్ వలికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు శివ రాజేష్, పాఠశాల సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో క్రీడాకారులకు చేయూత



**చీరాల, ఆగస్టు14, పెన్ పవర్**

రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వ ర్యంలో, నిరంతరం నిర్వహిస్తు న్న సేవా కార్యక్రమాలలో భాగం గా, వాడరేవులోని జిల్లా పరిష త్ హైస్కూల్ నందు, గెల్లి శ్రీకృష్ణ రాంకుమార్(దుబాయ్) ఆర్థిక సహకారంతో, రూ.10 వేల వి లువ గల క్రీడా పరికరాలను అందజేశారు. కబడ్డి పోటీలలో పాల్గొన్న బాలుర జట్టుకి, బాలి కల జట్టుకు, విన్నర్స్ కి ఒక్కో జట్టుకి 1,116/- లు, రన్నర్స్ కి ఒక్కో జట్టుకి, రూ.516/- లు నగదు బహుమతులు అందజే శారు. చదువులో, క్రీడలలో బా గా రాణించాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వర రావు, నక్కల సురేష్ బాబు, పోలుదాసు రామకృష్ణ, దోగు పర్తి వెంకట సురేష్, జి.వై.ప్రసా ద్, హెడ్ మాస్టర్ కౌతవరపు శ్రీనివాసరావు, దండా నారాయ ణరావు, ఎన్.రవీంద్రబాబు, పి. రామ్ నరేష్ యాదవ్, గెల్లి శ్రీకృ ష్ణ రాంకుమార్ కుటుంబ సభ్యు లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్సకు శుభాకాంక్షలు తెలిపిన పైల శ్రీనివాస్

**పరవాడ ( పెన్ పవర్ )ఆగస్టు 14**

ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థలఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణను వైసీపీ సెంట్రల్ కమిటీ సభ్యులు పైన శ్రీనివాస్ బుధవారం విశాఖపట్నం లో వారి స్వగృహం నందు కలిసి పూల బొకే అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అభినందనలు తెలిపారు. అనంతరం పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది పేద ప్రజలు వైసీపీ కి పూర్వ వైభవానికి తొలి విజయం అన్నారు. చట్ట సభల్లో ఆంధ్ర ప్రజల, రాష్ట్ర భవిష్యత్తుపై ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ తన గళం, వాణి వినిపించాలని, పేదల పక్షాన పోరాటం అవసరమని,పేదలకు గత ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందించడానికి కృషిచేయాలని కోరారు.

